నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
శుక్రవారం మార్చి 07, 2025 www.navatelangana.com

చెరువులో పడి మహిళ మృతి



నవతెలంగాణ -హన్వాడ

చెరువు లో పడి మహిళ మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని కొనగట్టుపల్లి చోటు చేసుకున్నది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కొనగట్టుపల్లి గ్రామానికి చెందిన దర్పల్లి లక్ష్మమ్మ (45). గురువారం సాయంత్రం హన్వాడ చోటు చేసుకుంది స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం లక్ష్మమ్మకు కల్లు తాగే అలవాటు ఉన్నదని,మతిస్థిమితం సరిగా లేదన్నారు.మృతురాలికి భర్త ఇద్దరు కుమారులు ఉన్నారని స్థానికులు తెలిపారు. లక్ష్మమ్మ మృతి పై భర్త ఫిర్యాదు మేరకు హన్వాడ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. శవాన్ని పోస్టు మార్టం నిమిత్తం మహబూబ్‌నగర్ జిల్లా ఆస్పత్రికి పంపించారు.

ఉపాధి కూలీలకు ఓఆర్ఎస్ పాకెట్స్ పంపిణీ



నవతెలంగాణ- నవాబ్‌పేట

ఉపాధి హామీ పథకం ద్వారా పనిచేసే కూలీలకు ఓఆర్ఎస్ పాకెట్స్ ఎంపీడీవో జయరాం నాయక్ ,ఏపీఓ జ్యోతి కలిసి చిన్న కాకర్ల పహాడ్ సిద్దోటం గ్రామాలలో ఉపాధి హామీ పథకం ద్వారా పనిచేసే కూలీలకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సరైన కొలతలతో పనిచేస్తే సరైన సమయంలో డబ్బులు జమ అవుతాయని తెలిపారు.రైతుల ల్యాండ్ లేవలింగ్ వల్ల పంటలకు అనుకూలంగా ఉంటుందన్నారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.నర్సరీలో ఏర్పాటు చేసిన మొక్కల పెంచేందుకు బెడ్లను పరిశీలించారు.సకాలంలో మొక్కలు పెరిగితేనే వచ్చే వానకాలం సీజన్లో మొక్కలు నాటేందుకు త్వరగా పెరుగుతాయని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు ఉన్నారు.

హెల్త్ అసిస్టెంట్ శరభ లింగంకు డాక్టరేట్



నవతెలంగాణ -నవాబ్‌పేట

నవ పేట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న హెల్త్ అసిస్టెంట్ శరభ లింగంకు సామాజిక, సాంస్కృతిక, ఆరోగ్య సేవలపై ప్రపంచ సాంస్కృతిక,పర్యావరణ పరిరక్షణ కమిషన్ న్యూఢిల్లీ వారు గౌరవ డాక్టరేట్ అవార్డును అందజేశారు.యువతలో మార్పులు తీసుకురావడం, వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత నిరంతరం జరగాల్సిన ప్రక్రియ అంటూ బహిరంగ మలవిసర్జన సాంఘిక దురాచారం అంటూ స్వచ్ఛందంగా ప్రచారం చేయడం,కరోనా కష్టకాలంలో ప్రజలను చైతన్య పరచడం చేయాలన్నారు. ,యువజన సంఘాల సమాఖ్య అధ్యక్ష హోదాలో యువతలో చైతన్యాన్ని కలిగించడం,సమాజంలో మూఢ నమ్మకాల పట్ల విశ్వాసాలను విడగొట్టడం తదితర అనేక విషయాలు పరిగణలోకి తీసుకున్నారని తెలిపారు. అవార్డు రావడం పట్ల చాలా గర్వంగా ఉందన్నారు. ఇంకా తాను సామాజికపరంగా సేవలు అందించాల్సిన అవసరం ఉందన్నారు.ఈ విషయాన్ని ఈ అవార్డు తనకు గుర్తు చేస్తుందని,సహకరించిన పై స్థాయి అధికారులకు తోటి సహచరులకు ధన్యవాదాలు తెలిపారు.

సీనియర్ ఇంటర్ పరీక్షకు 233 మంది డుమ్మా

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ఇంటర్మీడియట్ పరీక్షలు రెండో రోజు జిల్లాలో ప్రశాంతంగా జరిగినట్లు 233 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానట్లు ఇంటర్మీడియట్ విద్యాధికారిని కౌసర్ జహాన్ ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం సీనియర్ ఇంటర్ సెకండ్ లాంగ్వేజ్ తెలుగు హిందీ సంస్కృతం ఉర్దూ పేపర్లకు పరీక్షలు జరిగినట్లు ఆమె పేర్కొన్నారు. ఎక్కడ ఎలాంటి కేసులు నమోదు కాలేదని ఈ పరీక్షకు జిల్లా మొత్తంగా 36 కేంద్రాలలో 9989 మంది విద్యార్థులు హాజరైనట్లు ఆమె వెల్లడించారు.

ఆపద మిత్ర వాలంటీర్లకు శిక్షణా కార్యక్రమం



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

జాతీయ విపత్తుల నివారణ సంస్థతో చేసుకొన్న అవగాహన ఒప్పందం ప్రకారం రాష్ట్ర విపత్తుల నివారణ సంస్థ ఆదేశాల మేరకు మహబూబ్ నగర్ జిల్లాలో ఎంపిక కాబడిన 300 మంది ఆపద మిత్ర వాలంటీర్లకు 3 దశలలో జరుగుతున్న శిక్షణ కార్యక్రమాలను గురువారం పరిశీలించుటకు కేంద్ర అధికారులు.మిశ్రా ,లికున్ పాత్రాలు రాష్ట్ర నోడల్ అధికారి శ్రీ గౌతమ్ తో కలసి సంయుక్తంగా జడ్పీ మీటింగ్ హాల్ నందు శిక్షణ ను పరిశీలించారు. ఇట్టి శిక్షణలో మాజీ సైనికులు, ఎన్‌సీసీ., ఎన్ఎస్ఎస్., నెహ్రూ యువ కేంద్ర సభ్యులు మరియు అన్ని గ్రామ స్థాయిలో ఉండే స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొనడం పై సంతోషం వ్యక్తం చేసినారు. వాలంటీర్లలలో కేంద్ర అధికారులు అవగాహన స్థాయిలను అడిగి తెలుసుకోవడం జరిగింది. గ్రామ స్థాయిలో ఆకస్మికంగా జరిగే సహజంగా మరియు మానవ చర్యల పల్ల కలిగే విపత్తులకు గోల్డెన్ అవర్ లో స్థానికంగా ఉండే పౌరులు యే విధంగా ప్రతిస్పందించాలో ప్రతి ఒక్కరికి ఆపదమిత్ర వాలంటీర్లు తెలుపాలని కోరినారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా ఫైర్ అధికారి కిశోర్, కలెక్టరేట్ తహసిల్దార్ జె. సువర్ణరాజు, జిల్లా శిక్షణ కేంద్ర కోఆర్డినేటర్ హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

స్నాక్స్ పరిశీలన

నవతెలంగాణ నవాబ్‌పేట..

మండల పరిధిలోని కొల్లూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు సాయంకాల తరగతులలో భాగంగా ఏర్పాటు చేసిన స్నాక్స్ ను ఎంపిటిఓ జయరాం నాయక్ పరిశీ లించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సాయంకాలం స్నాక్స్ తింటేనే చదువులో ఏకాగ్రత ఉంటుందని సరైన పౌష్టిక ఆహారం అందు తుందన్నారు. నాణ్యమైన స్నాక్స్ ను అందించి విద్యార్థులకు అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పది తరగతిలో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించాలని సూచించారు.



ఇంటర్ పరీక్షల బందోబస్తును పరిశీలించిన ఎస్పీ



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

మహబూబ్‌నగర్ జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణను పర్యవేక్షించేందుకు జిల్లా ఎస్పీ డి.జానకి గురువారం ప్రభుత్వ బాలుర జూనియర్ కాలేజ్ , ప్రభుత్వ బాలికల జూనియర్ కాలేజ్‌లను సందర్శించారు. ఈ సందర్భంగా పరీక్షా కేంద్రాల్లో భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల ఏర్పాట్లు, విద్యార్థుల రాకపోకలు, బహిరంగంగా సంచరించే వ్యక్తుల నియంత్రణ, అన్‌ఆథరైజ్డ్ ప్రవేశం తదితర అంశాలను ఆమె సమీక్షించారు.అన్ని పరీక్షా కేంద్రాలలో పోలీసు బందోబస్తును బలపరచాలని, అదనపు సిబ్బందిని మోహరించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. విద్యార్థులు మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ గాడ్జెట్లు, ఇతర నిషేధిత వస్తువులను పరీక్షా హాల్లోకి తీసుకురాకుండా ప్రత్యేక నిఘా పెట్టాలని సూచించారు. పరీక్షల సమయంలో మాస్ కాపీయింగ్‌ను అరికట్టేందుకు ప్రత్యేక నిఘా బృందాలను ఉన్నట్లు, అనుమానాస్పద వ్యక్తుల కదలికలను గమనిస్తూ ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఇజాజుద్దీన్, విద్యా శాఖ అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పాస్‌బుక్‌ల కోసం రైతుల

ఎదురుచూపులు

- పట్ట పాస్ పుస్తకాల గురించి ఎదురుచూపులు
- బ్యాంకు రుణాలు తీసుకోవడానికి ఇబ్బందులు పడుతున్న రైతులు

భూములు రిజిస్ట్రేషన్లు చేసుకొని నాలుగు నెలలు పూర్తి అయిన కూడా రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు రాక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. భూమి కొనుగోలు రిజిస్ట్రేషన్లు చేసుకున్నారు. రోజులు గడుస్తున్న పట్టాదారు పాస్ పుస్తకాలు చేతికి అందడం లేదు, పట్టాదారు పాస్ పుస్తకాల కోసం కాళ్లకు చెప్పులు అరిగేలా తిరిగి కండ్లకు కాయలు కాసేలా పాస్ పుస్తకాలు కోసం రైతులు ఎదురుచూస్తున్నారు.



నవతెలంగాణ- మహమ్మదాబాద్

మండలంలోని గాదిర్యాల్, నంచర్ల,మొకార్లబాద్,వెంకట్ రెడ్డి పల్లి,కంచింపల్లి, మహమ్మదాబాదం గిరిజన తండాలలో దాదాపు దాదాపు 200 మంది రైతులు విరాసతి, రిజిస్ట్రేషన్, భూమి కొనుగోలు రిజిస్ట్రేషన్ లు చేసుకున్నారు. రోజులు గడుస్తున్న పట్టాదారు పాస్ పుస్తకాలు చేతికి అందడం లేదు, పట్టాదారు పాస్ పుస్తకాల కోసం కాళ్లకు చెప్పులు అరిగేలా తిరిగి కండ్లకు కాయలు కాసేలా పాస్ పుస్తకాలు కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. పట్టాదారు పాస్ పుస్తకం రైతుకు ముఖ్యమైన ఆధారం ప్రతి పనికి పాస్ పుస్తకం ఎంతో ముఖ్యమైనది... బ్యాంకు రుణాలు తీసుకోవాలన్న కూడా భూమి ఉన్న కూడా పాస్ పుస్తకం లేకపోవడంవల్లబ్యాంకులో రుణాలు పొందలేకపోతున్నారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న తహసీల్దార్ కార్యాలయనీకి వెళ్లి కూడా స్పష్టమైన సమాధానం దొరకడం లేదు. దీనితో కొత్తగా రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులు తమకు పట్టదారు పాస్ పుస్తకాలు వస్తాయా లేదా అనే అనుమానంతో తీవ్ర ఆందోళనకు గురి అవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తమకు పాసుపుస్తకాలు అందేలా చూడాలని రైతులు కోరుతున్నారు.

మూడు నెలల నుంచి ఎదురు చూస్తున్నాం



నేను భూమి రిజిస్ట్రేషన్ చేసుకుని మూడు నెలలు అయినా కూడా పాస్ బుక్ రాలేదు. బ్యాంకులో రుణం కోసం వెళితే పాస్ బుక్ వచ్చినంకనే రుణం ఇస్తామన్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి పాసు బుక్ లు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలి.

-చాకలి కృష్ణయ్య గాదర్యాల్ గ్రామం

పై స్థాయి కార్యాలయం నుండి ఆగిపోయాయి



రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి కార్యాలయంలో నూతనంగా పట్టలు చేసుకున్న రైతులకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసాము,రిజిస్ట్రేషన్ పూర్తయిన వారికి తపాల కార్యాలయం నుండి నేరుగా రైతులకు కొత్త పాస్ బుక్ కులు వస్తూ ఉండే, నాలుగు నెలల నుండి రిజిస్ట్రేషన్ అయిన వారికి పాస్ బుక్ లు రావడం లేదు, పై స్థాయి కార్యాలయం నుండి ఆగిపోయాయని సమాచారం బ్యాంకులలో రుణాలు తీసుకోవాలని అను కున్న వారు రిజిస్ట్రేషన్ ప్రొసిడింగ్ చూపిస్తే సరిపోతుంది. బ్యాంకు వాళ్లు అనుమతించకపోతే బ్యాంక్ వాళ్లతో మాట్లాడి రుణాలు ఇప్పించడం జరుగుతుంది. కొత్త పాస్ బుక్ ఎప్పుడు వస్తాయని స్పష్టంగా తెలియడం లేదు.

తహసీల్దార్ తిరుపతయ్య,
మహమ్మదాబాద్ మండలం

సహకార సంఘాల బలోపేతానికి కృషి



నవ తెలంగాణ మహబూబ్ నగర్

జిల్లాలో సహకార సంఘాలను బలోపేతం చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను రాష్ట్ర సహకార శాఖ కమిషనర్ సురేంద్రమోహన్ ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లోని మినీ సమావేశ మందిరం ల జిల్లా కేంద్ర సహకార బ్యాంకు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల(పి.ఏసిఎస్)ల ప, యాసంగి ధాన్యం సేకరణ కార్యచరణ ప్రణాళిక పై కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు బ్రాంచీలలో నిధులు దుర్వినియోగం జరిగినట్లు తెలిసిన వెంటనే రికవరీకి చర్యలు తీసుకొని,ఇందులో ఉన్న వారి పై ఆస్తులను జప్తు చేయాలనిఆయన ఆదేశించారు. జిల్లాలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పనితీరును ఆయన సమీక్షించారు.తక్కువ గ్రేడింగ్ లో ఉన్న వాటిని ఉన్నత గ్రేడింగ్ తీసుకువచ్చేందుకు జిల్లా సహకార అధికారి వెంటనే చర్యలు చేపట్టాలని ఆయన తెలిపారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా కేంద్ర ప్రభుత్వం పెట్రోల్ బ్యాంకులు ఎల్పిజి ఫిల్లింగ్ స్టేషన్, గోడౌన్ లు, జన ఔషధి కేంద్రాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోనున్నట్లు ఆయన ఈ సందర్భంగా తెలిపారు .పి.ఏసిఎస్ గోదాంలు భారత ఆహార సంస్థ కు ధాన్యం నిల్వ కు ఇవ్వడానికి ప్రతిపాదనలు పంపించాలని ఆయన సమావేశంలో ఆదేశించారు. .జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి,, రాష్ట్ర సహకార శాఖ అదనపు రిజిస్ట్రార్ శ్రీనివాసరావు,రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు,,జిల్లా సహకార అధికారి శంకరాచారి మార్కెటింగ్ శాఖ ఆర్.డి.డి. ప్రసాద్ జిల్లా మార్కెటింగ్ అధికారి బాలమణి తదితరులు పాల్గొన్నారు.

ఎల్ ఆర్ఎస్ దరఖాస్తుదారులు 31 లోపు రుసుము చెల్లించాలి



నవ తెలంగాణ -మహబూబ్ నగర్

జిల్లాలో ఎల్ఆర్ఎస్ కు దరఖాస్తు చేసుకున్న వారు మార్చి 31 లోగా రుసుమ చెల్లింపు చేస్తే ప్రభుత్వం 25 శాతం రాయితీ కల్పించినట్లు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ తెలిపారు.గురువారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మహబూబ్ నగర్ నగర పాలక సంస్థ ను సందర్శించి ఎల్ఆర్ఎస్. హెల్ప్ లైన్ ను పరిశీలించి సిబ్బందికి సూచనలు చేశారు.నగర పాలక సంస్థ లో ఎల్.అర్.ఎస్.దరఖాస్తు చేసుకున్న లే అవుట్ యజమానులు వచ్చి హెల్ప్ లైన్ వద్ద చెల్లించ వలసిన ఫీజు గురించి తెలుసు కున్నారు.లే అవుట్ ల యజమానులకు హెల్ప్ లైన్ సెంటర్ ద్వారా ఫీజు చెల్లింపు పై అవగాహన కలిగించి వారి సందేహాలు నివృత్తి చేయాలని అన్నారుఈ పథకానికి సంబంధించిన ఏవైనా సందేహాలు లేదా వివరాల కోసం కలెక్టరేట్ టోల్ ఫ్రీ నెంబర్: 08542-241165, మహబూబ్ నగర్ నగర పాలక సంస్థ లో హెల్ప్ లైన్ నెంబర్: 7093911352 ను సంప్రదించ వచ్చని ఆయన తెలిపారు.ఈ టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా ప్రతి రోజు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు సమాచారం పొందవచ్చని ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించు కొవాలని అన్నారు.ఎల్అర్ఎస్. దరఖాస్తు దారులు%https://lrs.telangana.gov.in/layouts/Citizenlogin.aspx%వెబ్ సైట్ లాగిన్ ద్వారా కూడా ఫీజు చెల్లించ వచ్చని తెలిపారు.అనంతరం అర్బన్ డే మీటింగ్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పాల్గొన్నారు మహబూబ్‌నగర్ నగర పాలక సంస్థ, భూత్పూర్ జడ్చర్ల,దేవరకద్ర కమిషనర్లతో ఎల్ఆర్ఎస్ పై, వాటర్ సప్లై ఆస్తి పన్ను నీటి కులాయి చార్జీలు పైన సమీకక్షించారు.ఆస్తి పన్ను వసూలు వంద శాతం చేయాలని అన్నారు.సమావేశం లో మహబూబ్ నగర్ నగర పాలక సంస్థ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి ,జడ్చర్ల ,దేవరకద్ర ఇన్చార్జి కమిషనర్ లక్ష్మారెడ్డి, భూత్పూర్ కమిషనర్ మహ్మద్ నూరుల్ నజీబ్ తదితరులు ఉన్నారు.

మోడల్ విలేజ్‌గా దేపల్లె

వాడవాడలా తిరుగుతూ ప్రజల సౌకర్యార్థంపై మోడల్ విలేజ్ గా ఎంపిక చేసినందుకు తమ గ్రామంలో అత్యధికంగా 100కు పైన ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల మంజూరుతో మహిళల కళ్ళలో ఆనందం కలుగుతుంది అని తెలిపారు.

- దేపల్లి కాంగ్రెస్ నాయకులు వెంకటేష్ గౌడ్
- ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డికి ధన్యవాదాలు
- మాజీ సర్పంచ్ రాములు





నవతెలంగాణ-నవాబ్ పేట

మండల పరిధిలోని దేపల్లె గ్రామాన్ని మోడల్ విలేజ్‌గా ఎంపిక చేసినందుకు, తమ గ్రామం అభివృద్ధిలో దూసుకుపోతుందనిగ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని దేపల్లె సీనియర్ కాంగ్రెస్ నాయకులు వెంకటేష్ గౌడ్ అన్నారు. గురువారం తన గ్రామంలో వీధుల్లోని సంబంధించిన పనులను సంబం ధించి నిరూపించారని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి, ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డికి ధన్య వాదాలు తెలిపారు.కొల్లూరు గేట్ నుంచి భీమారం గ్రామం వరకు బీటీరోడ్డును నాలుగు కోట్ల 15 లక్షల రూపాయలతో మంజూరు చేసి ప్రజల కష్టసుఖాలను తెలుసుకొని వారి సౌకర్యార్థం 70 ఏళ్ల కల నెరవేర్చారని వారన్నారు.గత ప్రభుత్వాలు తమ గ్రామాన్ని అభివృద్ధికిఆమడ దూరంలో ఉంచారు. గత 30 ఏళ్ల కాలంలో ఏర్పాటు చేసిన సీసీ రోడ్లు భవనాలు నిర్మాణం తప్ప గతబీబిఆర్ఎస్ ప్రభుత్వం తమ గ్రామానికి చేసిందేమీ లేదన్నారు. గ్రామంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి 30 లక్షలకు పైగా నిధులు కేటాయించి గ్రామాన్ని సురక్షితంగా పరిశుభ్రమైన గ్రామంగా మురికి కాలువ లేకుండా అంతర్గత డ్రైనేజీ ఏర్పాటు చేసి అనారోగ్యానికి గురి కాకుండా ఆరోగ్యవంతమైన గ్రామంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని చెప్పారు.కొత్త 40 విద్యుత్ స్తంభాలను ఏర్పాటుచేసి రెండు ట్రాన్స్‌ఫారాలను మంజూరు చేయించి విద్యుత్ వెలుగులకు అంతరాయం లేకుండా చేయడం చేశారు.దేపల్లి గ్రామానికి పెద్దపీట వేస్తూ కోట్ల రూపాయల అంచనాలతో అభివృద్ధికి తోడ్పాటును అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి సీఎం రేవంత్ రెడ్డికి , ఎమ్మెల్యే అనిరుద్‌రెడ్డికి మాజీ డీసీసీ అధికార ప్రతినిధి దృశ్యంత్ రెడ్డికి తమ గ్రామ ప్రజలు రుణపడి ఉంటా మని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ,వెంకటేష్ గౌడ్ తెలిపారు.

రూ.15 లక్షలతో మంజూరు

ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి చెరువుతో నాలుగు కోట్ల 15 లక్షల రూపాయలతో బీటీ రోడ్డు మం జూరు కావడం చాలా సంతోషంగా ఉంది

షఫి ,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు.

గత పాలకులు పట్టించుకోలేదు

మా గ్రామానికి టిఆర్ఎస్ ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమంలో వెనుకడుగు వేశారు. మా గ్రామాన్ని పట్టించుకోలేదు.ఇప్పుడు వచ్చిన ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మాజీ డీసీసీ అధికార ప్రతినిధి ప్రశాంత్‌రెడ్డి ప్రత్యేక చొరవతో మా గ్రామం మోడల్ విలేజ్‌గా ఎంపికైయ్యింది.ఇక మునుముందు మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని హామీనిచ్చారు

మాజీ సర్పంచ్ రాములు.

అభివృద్ధి పథంలో నడుస్తోంది

మా గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్ చెరువుతోనే దేపల్లి గ్రామాన్ని మాలిడ్ మోడల్ విలేజ్‌గా ప్రకటించి అభివృద్ధి పథంలో నిలుపుతున్నారు. వెంకటేష్ గౌడ్ గ్రామానికి చేసిన సేవలు చాలా ఉన్నాయి తన సొంతంగా ప్రజలకు అన్ని విధాలుగా అండగా ఉంటున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డికి దుష్యంత్ రెడ్డికి ధన్యవాదాలు .

విశ్వనాథ్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు

తెలంగాణలో కుల గణన సామాజిక చారిత్రక పరిణామం

నవ తెలంగాణ -మహబూబ్ నగర్

మహబూబ్ నగర్: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన కుల గణన గొప్ప సామాజిక చారిత్రక పరిణామమని, కాంగ్రెస్ అగ్రనేత, పార్లమెంటులో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ప్రపంచం గర్వించదగ్గ తిరుగులేని లౌకికవాది అని, ఆయనను మించిన లౌకికవాది ప్రపంచంలో మరెవరు ఉండబోరని తెలంగాణ ఉద్యమకారుడు ప్రముఖ సామాజికవేత్త కాంగ్రెస్ సీనియర్ నాయకుడు హనీఫ్ అహ్మద్ గురువారం ఒక ప్రకటనలో కొనియాడారు. ఎన్నికల సందర్భంగా మేనిఫెస్టోలో పెట్టిన వాగ్దానాల మేరకు కులగనన చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ నేపథ్యంలో కొందరు తెలంగాణకు సంబంధించి పార్లమెంటుకు ప్రాతినిధ్యం వహిస్తూ రాజకీయ అనామకులు రాహుల్ గాంధీ కులం పై అవాకుల చవాకులు మాట్లాడటం అవివేకమని విమర్శించారు. రాహుల్ గాంధీ తండ్రి తాతలు స్వచ్ఛమైన కాశ్మీరీ, పార్సీ బ్రాహ్మణులని తెలిపారు. చారిత్రక సత్యాలు తెలుసుకోకుండా కొందరు మతోన్మాదులు రాహుల్ గాంధీ కులాన్ని మతాన్ని రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. ప్రపంచ దేశాలు సైతం రాహుల్ గాంధీ లౌకిక తత్వ విధానాలను హర్షిస్తున్నాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అనేక రాష్ట్రాల్లో ప్రభుత్వాలను కోల్పోతున్నదని తెలిసినప్పటికీ లౌకిక విధానాలపై నికరంగా నిలబడుతూ భారత రాజ్యాంగ ఆశయాల కోసం పనిచేస్తున్నారని తెలిపారు. ఈ రోజు ఆయన మహబూబ్ నగర్ లోని తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ పలు అంశాలపై హనీఫ్ అహ్మద్ స్పందించారు. భారతదేశానికి ప్రస్తుత పరిస్థితుల్లో రాహుల్ గాంధీ నాయకత్వం అత్యవసరమని అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ విధానాలతోనే భారత రాజ్యాంగానికి పరిరక్షణ ఉంటుందని స్పష్టం చేశారు. దశాబ్దం పైచిలుకు కాల వ్యవధిలో భారత దేశ ప్రజలు అధికార పార్టీ అనుసరిస్తున్న మతోన్మాద విధానాలను అర్థం చేసుకుని మతోన్మాదం విధానాల పట్ల విరక్తి చెందారని పేర్కొన్నారు. ప్రస్తుతం దేశంలోని అన్ని వర్గాల ప్రజలు లౌకిక విధానాలను అభిలాషిస్తున్నారని, రాహుల్ గాంధీ చేపట్టిన 'భారత్ జోడో యాత్ర' ఆంతర్యాన్ని ప్రజలు అర్థం చేసుకుంటున్నారని తెలిపారు. విభజించు పాలించు అనే మనువాద సిద్ధాంతం పై ఆధారపడిన ఆర్యన్ సంస్కృతి విధానాలను బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్నదని ఫలితంగా సంపన్నులు మరింత సంపన్నులుగా, పేదలు మరింత పేదలుగా మారుతున్న పరిస్థితి నెలకొన్నదని తెలిపారు.మత మైనారిటీలపై అణిచివేత కొనసాగుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. అందులో భాగంగానే కామన్ సివిల్ కోడ్ విధానాన్ని అమలులోకి తెచ్చారని విమర్శించారు. బీజేపీ పాలిత అన్ని రాష్ట్రాల్లోనూ ప్రజలు అనునిత్యం భయాందోళనలతో కాలం వెలదీస్తున్నారని చెప్పారు. బీజేపీ ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని కాల రాసేందుకు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ మహిళ వర్గాలపై అణచివేతకు అడుగడుగునా ప్రయత్నిస్తున్నదని విమర్శించారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

నవతెలంగాణ నవాబ్ పేట

మండల పరిధిలోని దొడ్డిపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులుగా స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ బృందం గంగాధర్, భానుప్రసాద్, సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులు సబ్జెక్టుల వారిగా ఉపాధ్యాయురాలుగా పాఠాలు చెప్పి తమ ప్రతిభను కనబరిచారు.విద్యార్థులు చూడముచ్చటగా వేషధారణ ఆయి బ్లాక్ బోర్డులను ఉపయోగిస్తూ వారి యొక్క వాక్ దాటితో హావాభావాలతో విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధనోపకరణములను ఉపయోగిస్తూ బోధించారు.దీంతోపాటు పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా శివ శంకర్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులుగా శివకుమార్, డీఈఓగా హిమశ్రీ, ఎంఈఓ గా వి. శివ కుమార్ ,పీఈటీగా లోకేష్ చైర్మన్ గా అమూల్య మిగతా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు యాదీలాల్ చైర్మన్ మల్లీశ్వరి, రాములు, బాల్‌రాజు, యాదయ్య, విద్యార్థులకు స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా బహుమతులు ప్రధానం చేశారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వనపర్తి
శుక్రవారం | మార్చి 7, 2025 | www.navatelangana.com

సమస్యల పరిష్కారం కోసం రిలే నిరాహార దీక్షలు



నవతెలంగాణ- వీపనగండ్ల

గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం శుక్ర, శనివారాల్లో రిలే నిరాహార దీక్షలు చేపడ్తునట్లు సీపీఎం మండల కార్యదర్శి డి.బాల్ రెడ్డి తెలిపారు. గురువారం మండల పరిధిలోని గోపాల్ దీన్నే గ్రామంలో సీపీఎం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేలో గుర్తించిన సమస్యల పరిష్కారం కోసం 7,8వ తేదీన గ్రామ బస్టాండ్ వద్ద రిలే నిరాహార దీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు గ్రామస్తులంతా రిలే నిరాహార దీక్ష కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు శేఖర్ రెడ్డి, పి.వెంకటయ్య, చంద్రయ్య, మౌలాలి, కృష్ణయ్య, రాముడు, నారాయణ, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

పర్యవేక్షణ లోపంతోనే తాగునీరు వృధా



నవతెలంగాణ -మదనాపురం

అధికారుల పర్యవేక్షణ లోపం వల్లే తాగునీరు వృధా అవుతోందని సీపీఎం మండల కార్యదర్శి వెంకట్‌రాములు ఆరోపించారు. గురువారం ఆయన పార్టీ నాయకులతో కలిసి రామన్‌పాడ్ నుండి కొత్త కోట వైపు దంతనూర్ శివారు వద్ద పైపులైన్ లీకేజిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దంతనూరు గ్రామ శివారులోని కాంక్రీట్ రెడీ మిక్స్ క్రేషర్ వద్ద ఉన్న ఎయిర్ వాల్ నుంచి కొన్ని నెలలుగా తాగునీరు వృధాగా పోతున్నాయని దీం తో సమీప గ్రామాల్లో తాగునీరు అందక ప్రజలు అల్లాడుతున్నారన్నారు. ఇప్పటికైనా అధికారు లు స్పందించి తాగునీరు వృధా కాకుండా ప్రతి గ్రామానికి, ప్రతిరోజు నీళ్ల అందించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు వెంకటేశు , చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించాలి



నవతెలంగాణ -వనపర్తి రూరల్

జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలను ప్రశాంత వాతావరణంలో పకడ్బం దీగా నిర్వహించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి సంబంధిత అధికారులకు సూచించారు. గురువారం కొత్తకోట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని రకాల మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. పరీక్షా కేంద్రాలలోకి మొబైల్ ఫోన్లు అనుమతించవద్దని ఆయన సూచించారు. పరీక్షకు 183 మంది విద్యార్థులకు గాను 179 మంది హాజరైనట్లు చీఫ్ సూపరింటెండెంట్ తెలిపారు. ఆయన వెంట తాసిల్దార్ వెంకటేశ్వర్లు ఇతర అధికారులు ఉన్నారు.

పాలిటెక్నిక్ ముందు డబ్బాలు ఏర్పాటు చేయండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు



నవతెలంగాణ-వనపర్తి రూరల్

పాలిటెక్నిక్ కళాశాల ముందు డబ్బాలను ఏర్పాటు చేయాలని సీపీఎం వనపర్తి జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు అన్నారు. గురువారం ఆయన జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ ముందు బస్టాండ్ రోడ్డు వైపు ఉన్న డబ్బాల తొలగింపుతో ఆధారం కోల్పోయిన వ్యాపారులను ఉద్దేశించి మాట్లాడుతూ పాలిటెక్నిక్ ముందు డ్రైనేజీ మీద డబ్బాలు వేసుకొని 40 సంవత్సరాల నుంచి వ్యాపారాలు చేస్తూ జీవనాన్ని కొనసాగిస్తున్నారన్నారు. రోడ్డు విస్తరణలో డబ్బాలను తొలగించి మూడు నెలల్లో తిరిగి డబ్బాలను వేయించి ఇస్తా మని హామీ ఇచ్చి నాలుగు సంవత్సరాలు అవుతున్నా డబ్బాలను ఏర్పాటు చేయలేదన్నారు. కొత్త ప్రభుత్వం వచ్చినా కూడా ఇంతవరకు వారికి ఎటువంటి ఆధారం చూపకుండా వారి బ్రతుకులతో ఆటలాడుతున్నారన్నారు. వెంటనే మున్సిపల్ కమిషనర్‌పై ఎమ్మెల్యే మెఘా రెడ్డి ఒత్తిడి తెచ్చి వీధి వ్యాపారులకు వారి అడ్డాలను చూయించి మునిసిపాలిటీ నుంచి రేకుల షెడ్డు వేయించి కిరాయికి ఇయ్యాలన్నారు. లేదంటే ఎవరి అడ్డాలో వాళ్ల డబ్బాలు వేసుకునేందుకు అవకాశం ఇవ్వాలన్నారు. 100 కుటుంబాలు ఈ డబ్బాలపైనే ఆధారపడి జీవిస్తున్నారని ఎన్నోసార్లు ఎమ్మెల్యేకు, కలెక్టర్ కు వినతి పత్రం అందజేసినా ఇంత వరకు ఉలుకు పలుకు లేదన్నారు. ఇప్పటికైనా స్పందించి వారి సమస్యను పరిష్కరించాలని లేదంటే దశల వారి ఆందోళనలకు సిద్ధమవుతామన్నారు. ఈ కార్యక్రమంలో వీధి వ్యాపారుల సంఘం అధ్యక్షులు కె భాస్కర్, ఉపాధ్యక్షుడు బాలేసాబ్, కార్యదర్శి రామస్వామి, సహాయ కార్యదర్శి వెంకటేశ్వర చారి, కోశాధికారి జె.చంద్రుడు, కమిటీ సభ్యులు శంకర్, నరేష్, టి.వెంకటస్వామి, టప్ప మురళి, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం



నవతెలంగాణ- వనపర్తి రూరల్

ఈనెల 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వనపర్తి జిల్లా కేంద్రంలోని గాంధీ నగర్ మహిళా కమ్యూనిటీ హాల్లో గురువారం సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. సాయిలీల అధ్యక్షత వహించిన ఈ సమావేశానికి సీపీఎం జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు ఏ.లక్ష్మి హాజరై ప్రసంగించారు. మహిళలపై జరుగుతున్న హింసను అరికట్టాలని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. శ్రమ దోపిడీకి హక్కుల అణిచివేతకు వ్యతిరేకంగా సాగిన ఉద్యమమే అంతర్జాతీయ మహిళా దినోత్సవమన్నారు. నూతన ఆర్థిక విధానాలు, మతోన్మాద విధానాలు, మహిళల హక్కులు సమాన అవకాశాలను విధ్వంసం చేస్తున్నాయని వారన్నారు. సభ్య సమాజం తల దించుకునేలా లైంగిక దాడులు కొనసాగుతున్నాయని, మీడియా, సాహిత్యం, సాంస్కృతిక రంగాలలో వస్తున్న పెను మార్పులు విష సంస్కృతిని పెంచుతున్నాయని వారన్నారు. పోరాడి సాధించుకున్న మహిళా కార్మిక చట్టాలను రద్దు చేస్తున్నారని 1948లో వచ్చినటువంటి ఫ్యాక్టరీ చట్టం స్త్రీలు రాత్రి సమయాల్లో పనిచేయడం నిషేధించిందని, ప్రస్తుతం ఆ నిషేధాన్ని ఎత్తివేసిన ప్రభుత్వాలు మహిళలకు భద్రత సౌకర్యాలు కల్పించడంలో తగిన శ్రద్ధ కనబరచడం లేదన్నారు. ఇంట్లో భార్యల మొకాలు ఎంతసేపు చూస్తూ కూర్చుంటారని అవమానపరిచిన ఎల్అండ్‌టీ కంపెనీ చైర్మన్ ఎస్ఎన్ సుబ్రహ్మణ్యం చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. బీజేపీ ప్రభుత్వం కూడా రోజుకు 12 గంటల పని చేయడానికి చట్టబద్ధం చేయడానికి చూస్తుందన్నారు. మోడీ ప్రభుత్వం వారానికి 90 గంటలు పని చేయాలని చూస్తుందని రోజుకు 13 గంటలు పని చేస్తే కార్మికుల నిద్ర, ఆరోగ్యం, కుటుంబ బాధ్యతలు, ఏమవుతుందని వారు ప్రశ్నించారు. ఈ సమావేశంలో సీపీఎం నాయకులు ఉమా, కవిత, కాలనీ ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు..

గ్రామాల్లోని సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ- ఆత్మకూరు

గ్రామాల్లో నెలకొన్న స్థానిక సమస్యలు పరిష్కరించాలని ఏఐకేఎస్ జిల్లా కోశాధికారి బి.వెంకటేష్ డిమాండ్ చేశారు. అమరచింత మండలంలోని ధర్మాపూర్ గ్రామంలో గురువారం ఏఐకేఎస్ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో దాదాపు 3000 జనాభా ఉన్నా ఇప్పటివరకు ధర్మపురి గేటు నుండి గ్రామంలోకి వెళ్లడానికి రోడ్డు లేదన్నారు. వెంటనే రోడ్డు వేసి ఆర్టీసి బస్సు సౌకర్యం కల్పించాలన్నారు.అదేవిధంగా గ్రామంలో ఉన్న స్కూలును 7 వ తరగతి వరకు పొడగించాలని, ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు భర్తీ చేసి గ్రామంలో స్కూలు నాణ్యత పెంచాలని కోరారు. వీధిలైట్లు ఐమాక్స్ లైట్లు వేసి గ్రామంలో ప్రజలకు లైట్లు అందుబాటులోకి తేవాలని మరియు దోమల బెడద లేకుండా చూడాలని రైతులకు భూత్పూర్ రిజర్వాయర్ నుండి పంటలకు నీళ్ల సరపర చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల నాయకులు మన్యం బాలకృష్ణ శంకర్ మోహన్ మహేష్ అశోక్ రాజు తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ తాగునీరందిస్తున్నా..

అందని వేతనాలు



- ఇళ్లు గడవక అప్పులు
- ఇబ్బందుల్లో మిషన్ భగీరథ కార్మికులు

నవతెలంగాణ-వీపనగండ్ల

గ్రామ గ్రామాన ప్రతిఇంటికీ క్రమం తప్పకుండా స్వచ్ఛమైన తాగునీరు అందిస్తున్నా ఏడు నెలలుగా వేతనాలు లేక.. ఇండ్లు గడువక అప్పులు చేయాల్సి వస్తోందని మిషన్ భగీరథ ఔట్‌సోర్సింగ్ కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందించాలని ఉద్దేశంతో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం మిషన్ భగీరథ పథకాన్ని అమలు చేసింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నీటిని శుద్ధి చేసేందుకు మిషన్ భగీరథ పథకం కింద ప్లాంట్లను ఏర్పాటు చేసింది. అందులో పని చేసే సిబ్బంది నియామకం కోసం ప్రభుత్వం మేఘ, చల్లా తదితర సంస్థలతో ఒప్పందం చేసుకుంది. ఈ సంస్థల పరిధిలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా సుమారు 1,500 మంది వరకు లైన్‌మెన్, పిట్టర్లు, ఆపరేటర్లుగా పని చేస్తున్నారు. సంబంధిత కాంట్రాక్టర్లు కార్మికులకు కేటగిరి వారిగా రూ.9,500 నుంచి రూ. 12,000 లోపు వేతనాలు చెల్లిస్తున్నారు. అవికూడా కొన్ని ఎజెన్సీలు అడపాదడపా చెల్లిస్తుండగా కొందరు నెలలు కావస్తున్నా చెల్లించకుండా కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారంటున్నారు. వేతనాల విషయమై సంబంధిత అధికారులకు విన్న వించినా పట్టించుకోవడంలేదని దీంతో ఓ పక్క పిల్లల చదువులు మరో పక్క కుటుంబ పోషణ భారంగా మారిందని కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కార్మికులకు పనుల వద్ద సేఫ్టీ బెల్టులు ,హెల్మెట్లు గ్లౌజులు, బూట్లు ఇవ్వడంలేదని వారు అలాగే పంప్ హౌస్‌లవద్ద ప్రమాదకరంగా పనులు చేయాల్సి వస్తుందంటున్నారు. వేతనాలు ఇప్పించాలంటూ మిషన్ భగీరథ ఎస్ఈ కార్యాలయం వద్ద సిఐటీయూ, ఇతర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహించి, అధికారులకు వినతి పత్రాలు అందజేసినా ఫలితం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

గత ప్రభుత్వ హయాంలోని ఏజెన్సీల కాలపరిమితి అయిపోతుందని ఆ సంస్థలో పని చేసే కార్మికులను కొత్త ఏజెన్సీలు తిరిగి విధుల్లోకి తీసుకుంటారా లేద అని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వం మిషన్ భగీరథ పథకంలో పనిచేస్తున్న కార్మికులందరికీ రెగ్యులరైజేషన్ చేస్తామని హామీలు ఇచ్చి అమలు చేయలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు కార్మికుల అందర్నీ రెగ్యులరెజ్ చేస్తామని చెప్పి ఏడాదిన్నర అవుతున్నా కలయాపన చేస్తుందని కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి మిషన్ భగీరథ కార్మికులను పర్మినెంట్ చేయడంతో పాటు వేతనాలు రెగ్యులర్‌గా చెల్లించాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

వేతనాలు చెల్లించాలని ఆదేశాలిచ్చాం
-మేఘారెడ్డి, మిషన్ భగీరథ ఈఈ

కార్మికుల వేతనాలపై మిషన్ భగీరథ ఈఈ మేఘారెడ్డిని వివరణ కోరగా మిషన్ భగీరథ పంప్ హౌజ్ దగ్గర పనిచేసే లైన్‌మెన్, ఆపరేటర్ల వేతనాలు ఆయా సంస్థల యజమానులే చెల్లిస్తారు.కొన్ని సంస్థలు రెగ్యులర్‌గా చెల్లిస్తున్నాయి. కొన్ని సంస్థలు కార్మికులను పట్టి వేతనాలు చెల్లిస్తున్నారు. అలా కాకుండా ప్రతినెల చెల్లించాలని ఆ సంస్థల కాంట్రాక్టర్లకు ఆదేశాలు ఇచ్చామని తెలిపారు.

మిషన్ భగీరథ కార్మికులతో వెట్టిచాకిరి



మిషన్ భగీరథ పథకం పథకంలో పనిచేసే కార్మికులతో ప్రభుత్వం వెట్టిచాకిరి చేయించుకుంటుంది. కార్మికులకు కనీస వేతన చట్టం ప్రకారం నెలకు రూ. 26వేల వేతనం చెల్లించాలి. అలా కాకుండా కాంట్రాక్టర్లు 9వేల నుంచి 10వేల లోపు చెల్లించి చేతులు దులుపుకొంటున్నారు. అవికూడా రెగ్యులర్ గా ఇవ్వడం లేదు. కార్మికులకు వేతనాలు రెగ్యూలర్‌గా చెల్లించకపోతే సీఐటీయూ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడ్తాం.

- బాలగౌడ్, సీఐటీయూ జిల్లా నాయకుడు

ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై దృష్టి సారించాలి

- కలెక్టర్ ఆదర్శ్ సురభి



నవతెలంగాణ- వనపర్తి రూరల్

మహిళలు ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై దృష్టి సారించి క్యాన్సర్ వంటి రోగాలు దరిచేర కుండా కాపాడుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. ఈ నెల 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో గురువారం నర్సింగాయపల్లి ఎంసిహెచ్‌లో మహిళా సిబ్బందికి ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో డయాబెటిస్, రొమ్ము క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్, విటమిన్ డి3, విటమిన్ బి12, థైరాయిడ్ వంటి వ్యాధులకు ఉచితంగా పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ పరీక్షలను మహిళ ఉద్యోగులు అందరూ వినియోగించుకోవాలన్నారు. ప్రస్తుతం జిల్లాలో పీహెచ్‌సీ స్థాయిలోనే అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని, వాటిని ప్రజలందరూ సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలోని ఎన్ఆర్సి సెంటర్ ద్వారా 400 మంది, సామ్, మామ్ పిల్లల ఆరోగ్యాన్ని మెరుగుపరిచి నట్లు ఆయన చెప్పారు. ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమంలో పరీక్షలు చేయించుకునేందుకు అంగన్వాడీ టీచర్లు, ఏపీ ఎమ్‌లు, స్వయం సహాయక మహిళా సభ్యులు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నరసింగయపల్లి ఎంసిఏ ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న క్రిటికల్ కేర్ యూనిట్ భవన నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. వేగంగా పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని డిజిఎం ఎస్ఐడిసి ఇంజనీర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి ఉమాదేవి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులు, జిల్లా సంక్షేమ శాఖ అధికారి సుధారాణి, ఎంసిడి ప్రో గ్రాం అధికారి రామచందర్, వైద్యశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలి

ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ఎంపికైన లబ్ధిదారులు వేగంగా ఇళ్ల నిర్మాణం ప్రారంభం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి సంబంధిత అధికారులకు ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, ఉపాధి హామీ పనులు, బ్యాంకు లింకేజీ రుణాల అంశాలపై ఎంపీడీవోలు, ఏపీఎంలతో మండలాల వారీగా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల పథ కానికి ఎంపిక మంజూరు పత్రాలు అందుకున్న లబ్ధిదారులు వెంటనే ఇలా నిర్మాణం పనులు ప్రారంభం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోలను ఆయన ఆదేశించారు. లబ్ధిదారులందరీ కి ఆయా గ్రామాలలో గ్రామ పంచాయతీ సమావేశాలు నిర్వహించి, ఇళ్ల నిర్మాణంపై అవగాహన కల్పించాలన్నారు. అన్ని మండల కేంద్రాలలో వేగంగా ఇందిరమ్మ ఇల్లు నమూనా ఇంటి నిర్మాణాలు పూర్తి చేయా లని ఆయన సూచించారు. ఇంకా ప్రారంభానికి నోచుకొని మండలాలలో స్థలాలు గుర్తించి అప్పగిం చాలని రెవిన్యూ అధికారులకు ఆయన సూచించారు. ఎండలు ముదురుతున్న తరుణంలో ఉపాధి పని ప్రదేశాల్లో నీటి సౌకర్యం, నీడ ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో లేబర్ మొబిలైజేషన్ పెంచాలని ఆయన సూచించారు. వనమహోత్సవంలో నాటిన మొక్క లకు సంబంధించి సర్వైవల్ రిపోర్టు సమర్పించాలని ఆయన అన్నారు. మహిళా స్వయం సహాయక సంఘాలకు సంబంధించి బ్యాంకు లింకేజీ రుణాల విషయంపై పెండింగ్ టార్గెట్ పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ యాదయ్య జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి ఉమాదేవి, జిల్లా పంచాయతీ అధికారి సురేష్, గృహ నిర్మాణ శాఖ అధికారులు పర్వతాలు, విఠోబా, ఎంపీడీవోలు, ఏపీఎంలు పాల్గొన్నారు.

రైతులకు సాగునీరు ఇవ్వాలి

- మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి



నవతెలంగాణ-పాన్‌గల్

రైతులు సాగు చేసిన పంటలకు సాగునీరు ఇవ్వాలని కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల పరిధిలోని అన్నారం గ్రామంలో సాగునీరు అందక ఎండిపోతున్న వరి, వేరుశనగ పంటలను గురువారం ఆయన బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోప్లాపూర్ గ్రామంలో అధికార పార్టీ నాయకులు గతంలో అర కిలోమీటర్ కాలువ తీయకుండా అడ్డుకున్నారన్నారు. ఇటీవల రైతులు కాలువ తీసి పంటలకు సాగునీరు అందించాలని, అన్నారం చౌరస్తాలో పార్టీలకతీతంగా ధర్నా నిర్వహించారన్నారు. అప్పుడు అధికారులు వారం రోజుల్లో కాలువ తీసి రైతులకు సాగునీరు అందిస్తామని తెలిపి నెల రోజులైనా కాలువ తీయడం లేదన్నారు. దీంతో రైతుల సాగు చేసిన పంటలు ఎండి పెట్టుబడులు పెట్టి అప్పులపాలు అవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులకు సాగునీరు ఇవ్వాలని ధర్నా చేపట్టిన బీఆర్ఎస్ కార్యకర్తలపై పోలీసులు కేసులు నమోదు చేయడం తగదన్నారు. పార్టీల కతీతంగా ప్రజలు ధర్నా చేస్తే బీజేపీ, బీఆర్ఎస్ కార్యకర్తలపై కేసులు నమోదు చేయడమేంటని ప్రశ్నించారు. వారిపై పెట్టిన కేసులను తక్షణమే ఎత్తివేలని కలెక్టర్, ఎస్పీకి కోరుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న మధుమేహ పరీక్షలు



నవతెలంగాణ -ఆత్మకూరు

అమరచింత మండల పరిధిలోని సింగంపేట గ్రామంలో గురువారం గ్రామ ప్రజలకు మిషన్ మధుమేహ పరీక్షలు నిర్వహించారు. గ్రామంలో ఇది వరకు 450 మందికి పరీక్షలు నిర్వహించినట్లు వైద్య సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రత్యూష, ఆరోగ్య కార్యకర్తలు పి. శాంత, పి శాంతమ్మ గ్రామస్తులు పాల్గొన్నారు.

మత్తు మహమ్మారిని తరిమికొడదాం

- ఎస్పీ రావుల గిరిధర్



నవతెలంగాణ-పెబ్బేరు

గంజాయి, డ్రగ్స్ మహమ్మారిని తరిమికొడదామని ఎస్పీ రావుల గిరిధర్ పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మానవ హక్కుల సమితి ఆధ్వర్యంలో గురువారం పెబ్బేరు సుభాష్ చౌరస్తాలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సైబర్ నేరాలు, గంజాయి, డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యాక్రమానికి ఎస్పీ హాజరై మాట్లాడుతూసైబర్ నేరగాళ్లు డిజిటల్ అరెస్ట్, సైబర్ స్టాకింగ్, వర్క్ ఫ్రమ్ హోం పేరుతో మనల్ని ఆకర్షితులను చేస్తూ, కొన్నిసార్లు భయభ్రాంతులకు గురి చేస్తూ మన నుండి డబ్బులను కాజేస్తారని వివరించారు. అటువంటి వాటిని నమ్మకూడదని, ఒకవేళ డబ్బులు నష్టపోతే వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930కి కాల్ చేసి కంప్లైంట్ రిజిస్టర్ చేసుకోవాలని, తదుపరి సమీప పోలీస్‌స్టేషన్ ని సంప్రదించాలని సూచించారు. నేటి సమాజంలో ఇంటర్నెట్ వినియోగం పెరిగిందని, వాటిపై విద్యార్థులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని, సోషల్ మీడియా వాడకం సరైన పద్ధతిలో ఉండాలని, మనకు సంబంధించిన వ్యక్తిగత సమాచారాన్ని సోషల్ మీడియాలో పెట్టుకోకూడదని, ఇంటర్నెట్ అనేది జ్ఞానాన్ని పెంచుకోవడానికి తప్ప, మరొక విధంగా వాడకూడదని, ముఖ్యంగా విద్యార్థినులు వారి వ్యక్తిగత ఫోటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేయకపోవడం మంచిదని, అపరిచిత వ్యక్తులను పేస్‌బుక్, ఇన్‌స్టాగ్రాంలో గాని, మరి ఏ విధమైన సోషల్ మీడియా సైట్లలో స్నేహితులుగా యాక్సెప్ట్ చేయకూడదన్నారు. అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే వీడియో కాల్స్‌లను అటెండ్ చేయకూడదని, అదేవిధంగా విద్యార్థులు బెట్టింగ్ యాప్ లకి దూరంగా ఉండాలని, సైబర్ నేర గాళ్లు మొదట డబ్బు ఆశ చూపి, తదుపరి మన ఫోన్లో ఉన్న డేటాను తస్కరించి, తద్వారా మన బ్యాంక్ అకౌంట్‌లో ఉన్న డబ్బులను కొట్టేస్తారని విద్యార్థులకు వివరించారు. అదేవిధంగా ఎట్టిపరిస్థితుల్లో డ్రగ్స్, మద్యం అలవాటు చేసుకోరాదన్నారు. ఎవరైనా గంజాయి తాగుతున్నట్లు, విక్రయిస్తున్నట్లు తెలిస్తే 100 డయల్ ద్వారా పోలీసులకు సమాచారం ఇవ్వాలని, వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని చెప్పారు. 18 దాటిన వారు మాత్రమే లైసెన్స్ కలిగి ఉండి వెహికిల్స్ నడపాలని, ఇంట్లో తల్లిదండ్రులు పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని సూచించారు. ర్యాష్ డ్రైవింగ్ చేయకూడదని, చట్టరీత్యా అది నేరమని, ప్రమాదాలు జరిగితే కుటుంబాలే రోడ్డున పడే అవకాశం ఉంటుంది కనుక వెహికిల్స్ నడిపేవారు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని వివరించారు.ఈ కార్యక్రమంలో పెబ్బేరు ఎంపీఐ వాసుదేవరావు, ఎస్సై హరిప్రసాద్ రెడ్డి, ఎంఈవో జయరాములు, కౌన్సిల్ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

లాల్ సింగ్‌కు పరామర్శ

పెబ్బేరు పట్టణంలోని జ్యోతి కిరాణం వ్యాపారవేత్త లాల్ సింగ్‌ను ఎస్పీ రావుల గిరిధర్ గురువారం పరామర్శించారు. లాల్ సింగ్ గత కొన్ని నెలల క్రితం షుగర్ వ్యాధితో బాధపడుతు హాస్పిటల్లో చేరగా షుగర్ తీవ్రస్థాయిలో ఉందని కాలు తీసవేయాలని డాక్టర్లు తప్పుడు రిపోర్టులతో నమ్మించి నా కాలును తీసివేశారని, ఏ పని చేయ లేకుండా నా పరిస్థితి చాలా దారుణంగా చేశారని డాక్టర్లపై ఎస్పీకి తన గొడును విన్నపించుకున్నాడు. ఈ సందర్భంగా ఎస్పీ కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ లాల్ సింగ్ తనకు ఎన్నో సంవత్సరాలుగా ఫ్యామిలీ నెంబర్ గా ఉన్నాడని తనకు ఇలాంటి పరిస్థితి రావడం చాలా బాధాకరమని, అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ ముచ్చటగా మాట్లాడేవాడని అంత మంచి వ్యక్తికి ఇలా జరగడం బాధాకరమని ఆయనను పరామర్శించి, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు



నవతెలంగాణ -ఆత్మకూరు

ఆత్మకూరు మున్సిపల్ పట్టణంలోని ఎస్సీ బాలుర వసతి గృహంలో గురువారం తిప్పడంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఆధ్వర్యంలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది విద్యార్థులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తే ఆరోగ్యవంతమైన జీవితం గడపవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వసంత, వార్డెన్ బెనర్జీ, ఆరోగ్య పర్యవేక్షకుడు ఏ.సురేందర్ గౌడ్, నాగలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

గంజాయితో పట్టుబడ్డ నిందితుల రిమాండ్



నవతెలంగాణ- బిజినేపల్లి

మండలంలోని వసంతాపూర్ గేటు సమీపంలో గంజాయి విక్రయిస్తున్న జార్కండ్ కు చెందిన బిట్టు కుమార్ రామ్, అప్పు కుమార్ మహేష్ దుర్గాప్రసాద్ వినయ్‌లను అదుపులోకి తీసుకొని వారి నుంచి 909 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు గురువారం సీఐ కనకయ్య తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాలలో గుట్టుచప్పుడు కాకుండా గంజాయి విక్రయాలు సాగుతున్నాయని విశ్వసనీయ సమాచారంతో ఎస్సై శ్రీనివాస్ ఆధ్వర్యంలో రెండో ఎస్సై రాజశేఖర్ సిబ్బంది వల పని అక్రమంగా గంజాయి విక్రయిస్తున్న ఝార్కండ్ రాష్ట్రానికి చెందిన ఐదుగురిని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నట్లు తెలిపారు. వారిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఎవరైనా గంజాయి విక్రయించినట్లు తెలిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గంజాయికి బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దని యువతకు సూచించారు. ఎవరైనా గంజాయి కి అలవాటు పడినట్టు గుర్తిస్తే మొదటిసారి కేసు పెట్టకుండా కౌన్సిలింగ్ ఇచ్చి పంపిస్తామని తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
శుక్రవారం | మార్చి 07, 2025 | www.navatelangana.com

పుస్తక పఠనంతో నైపుణ్యాలను పెంచుకోవాలి

- డీఈఓ రమేష్ కుమార్

నవతెలంగాణ-ఉప్పునుంతల

ప్రతి విద్యార్థి ఆత్మవిశ్వాసం అలవర్చుకొని జీవితంలో ముందుకు సాగాలని, ముఖ్యంగా పుస్తక పఠనంతో విమర్శనాత్మక ఆలోచన నైపుణ్యాలను పెంపొందించుకోవాలని నాగర్‌కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రమేష్ కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాల, కస్తూర్బా పాఠశాల, ప్రాథమిక పాఠశాలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలల విద్యార్థులతో ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు పుస్తక పఠనం చేయడం ద్వారా విమర్శనాత్మక ఆలోచనా నైపుణ్యాలను ప్రోత్స హిస్తుందని కీలక మైన ఆలోచనా సామర్థ్యాలు, జ్ఞాపకశక్తి పెంపొందుతుంద న్నారు. కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బిచ్చ నాయక్, సైదాబాను, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులున్నారు.

'సెమినార్‌ను జయప్రదం చేయండి'

నవతెలంగాణ-పెంట్లవెల్లి

అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని కేవీపీఎస్ ఆధ్వర్యంలో మనువాదం దళిత మహిళ హక్కులపై అనే అంశంపై సెమినార్ నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో రైతు సంఘం కార్యాలయంలో నిర్వహిస్తున్నామని కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.హనుమంతు విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా కార్యదర్శి కందికొండ గీత, కేవీపీఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అంతటి కాశన్న, పులిజాల పరశురాములు హాజరవుతున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో ఉన్నటువంటి దళితులు, మహిళలు హాజరై సెమినార్‌ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

తాండల సమగ్ర అభివృద్ధికి పాటుపడుతా

- ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్ రెడ్డి

నవతెలంగాణ-బిజినేపల్లి

మండలంలోని తాండలు అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధి సాధిం చేందుకు పాటుపడతానని ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్ రెడ్డి అన్నారు. మండలంలోని వసురాంతాండలో గురువారం నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించి మాట్లాడారు. తండాల్లో అంతర్గత రోడ్ల అభివృద్ధికి, డ్రైనేజీ, పాఠశాలలో అవసరమైన మౌళిక వసతులు వంటి అభివృద్ధి పనులకు అవసరమైన ప్రతిపాదనలు పంపిస్తే నిధులు మంజూరు చేయిస్తానన్నారు. ఇల్లు లేని ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయిస్తామన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా మంజూరైన రూ.20లక్షల నిధులతో గ్రామ పంచాయతీ భవనం నిర్మాణం చేపట్టినట్లు పంచాయతీ కార్యదర్శి శ్రీజ తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మిద్దె రాములు, వెంకటస్వామి, హరీష్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, వీరేందర్, రాంచందర్ నాయక్, మాజీ సర్పంచులు అవంతి శంకర్, గంగన మోని తిరుపతయ్య, రాంచందర్, అమృత్ రెడ్డి తదితరులున్నారు.

నూతన వధువుకు పుస్తె మెట్టెలు సహాయం



తిమ్మాజిపేట : మండలంలోని మారేపల్లి గ్రామపంచాయతీ పరిధిలోగల రుక్మద్దీన్ గడ్డకు చెందిన కప్పెర పెంటమ్మ, కృష్ణయ్య దంపతుల ద్వితీయ కూతురు వివాహానికి మారేపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు నేరెళ్లపల్లి మనోహర్ సతీమణి అన్నమ్మ పుస్తె మెట్టెలు అందించి నూతన వధూవరులను ఆశీర్వదించారు.

కేఎస్ఐ కాలువలో గుర్తు తెలియని మహిళ శవం లభ్యం

నవతెలంగాణ-బిజినేపల్లి

మండలంలోని పోలేపల్లి గ్రామ సమీపంలోని కేఎస్ఐ కాలువలో తెలియని వృద్ధురాలి శవం లభ్యమైనట్లు ఎస్ఐ కె.శ్రీనివాస్ గురువారం తెలిపారు. స్థానికులు కేఎస్ఐ కాలువలో శవం తేలిందని సమాచారం ఇవ్వడంతో కాలువలో నుంచి శవాన్ని బయటకు తీసి పంచనామ చేసి శవాన్ని నాగర్‌కర్నూల్ జిల్లా ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు. ఈఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

స్వయం పరిపాలన దినోత్సవం

కోడేరు : మండలంలోని బ్లూమింగ్ బడ్స్ పాఠశాలలో విద్యార్థులే ఉపాధ్యాయులై కన్నుల పండుగగా స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్‌గా అవంతిక, డీఈవోగా యశ్వంత్, ఎంఈఓగా హప్సా తబస్సుం, ప్రిన్సిపాల్‌గా ప్రశాంత్, వైస్ ప్రిన్సిపాల్‌గా ప్రణీత, ఉపాధ్యాయులుగా సౌమ్య, సారిక, బిందు, టీనా, శక్రు నాయక్, ఆధ్యా, సరిత, రేణుక, ఫిర్దోస్, పీఈటీలుగా ప్రవీణ్, తరుణ్, దీక్షిత్, రిషి కుమార్, దివ్య వ్యవహరించారు. కార్యక్రమంలో బ్లూమింగ్ బడ్స్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎండి.రఫీ, కరస్పాండెంట్ నాగరాజు, సురేష్, రామకృష్ణ, ఉపాధ్యాయులు భార్గవి, శిరీష, స్వప్న, మెహారాజ్, రాహిన్ ,హైమావతి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

'వేసవిలో ఆరోగ్య చిట్కాలతో ఎంతో మేలు'

నవతెలంగాణ-ఉప్పునుంతల

వేసవిలో ఆరోగ్య చిట్కాలతో ఎంతో మేలు జరుగుతుందని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉప్పునుంతల వైద్యాధికారిని డాక్టర్ స్వప్న అన్నారు. వెల్టూరు మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే పాఠశాల(ఎంకపీ) విద్యార్థిలకు గురువారం వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ వేసవికాలంలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటం వలన తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చేతులు శుభ్రపరచుకునే విధానాన్ని వివరించారు. అనంతరం విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ శుభాకర్, జగదీష్, విద్యార్థులు పాల్గొన్నారు.

వ్యాధులపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలి : వైద్యాధికారి సృజన

నవతెలంగాణ-తాడూర్



ఇటీవల ప్రబలుతున్న వ్యాధులు సిఫిలిస్ హైపోథైటిస్, టీబీ, హెచ్ఐవి వంటి వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలని ప్రాథమిక ఆస్పత్రి వైద్యాధికారిని సృజన, దిశా క్లస్టర్ ప్రోగ్రామ్ సీపీఎం రమేష్ అన్నారు. గురువారం మండల పరిధిలోని ఇంద్రకల్ గ్రామంలో జిల్లా జనరల్ ఆస్పత్రి వారి సంపూర్ణ సురక్ష కేంద్రం ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో వారు మాట్లాడుతూ ఇటీవల ప్రబలుతున్న వ్యాధులు సిఫిలిస్ హైపోథైటిస్, టీబీ, హెచ్ఐవి వంటి వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి సంపూర్ణ సురక్షితంగా ఉన్నామని తెలుసుకోవాలన్నారు. అదేవిధంగా 142 మందికి హైపోథైటిస్ సిఫిలిస్, హెచ్ఐవితో పాటు జనరల్‌గా వచ్చే బీపీ, షుగర్ వంటి వ్యాధులపై కూడా రక్త పరీక్షలు చేశారు. కార్యక్రమంలో ఐసీటీసీ కౌన్సిలర్ శివశంకర్, ఎస్ఎస్‌కే మేనేజర్ శివకుమార్, ఎంఎల్‌హెచ్‌పీ మాధురి, ఎల్‌హెచ్ఓ అహ్మద్ అలీ, ఏఎన్ఎం సుమలత, ఏఎన్‌డీ ఆంజనేయులు, ఆర్‌డబ్ల్యూఓ సురేందర్, ఆశా కార్యకర్తలున్నారు.

సంక్షేమ పథకాల పట్ల అధికారుల నిర్లక్ష్యం

- నిర్లక్ష్యపు నిద్రావస్థలో అధికార యంత్రాంగం
- మండలంలో పత్రిక ప్రకటనలు, గ్రామాల్లో ఠాం ఠాం కరువు
- ప్రజలకు వద్దకు చేరని ప్రభుత్వ పథకాల సమాచారం
- నీరుగారుతున్న ప్రభుత్వ లక్ష్యం



నవతెలంగాణ-ఉప్పునుంతల

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వ పథకాలు అమలు దిశగా జిల్లా అధికార యంత్రాంగానికి బాధ్యతయుత ఆదేశాలు జారీ చేస్తున్నాయి. వారు కూడా అంతే బాధ్యతగా తమ తమ శాఖల అధికారులతో సమన్వయం ఏర్పాటు చేసుకొని మండలస్థాయి అధికారులకు క్షేత్ర స్థాయి దిశగా గ్రామాల్లో పథకాల అమలు పనితీరు తదితర విషయాలపై ప్రజలకు అందించాలని సూచించినా కూడా ఉప్పునుంతల మండలస్థాయి అధికారుల నిర్లక్ష్యం కారణంగా గ్రామాల్లోని ప్రజలకు వాటిపై పూర్తి అవగాహన లోపం ఏర్పడుతుందని మండల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రతి శాఖలో అధికారులు ఉద్యోగాన్ని నిర్లక్ష్యం చేస్తూ ప్రభుత్వ పథకాలను నీరుగారుస్తున్నారని ఆరోపణలున్నాయి . మండలస్థాయి అధికారులు ప్రజలకు ప్రభుత్వాలకు వారధిగా ఉండే పత్రికలకు సమాచారం అందించే స్థాయిలో లేక పోవడం గ్రామస్థాయిలో పనిచేసే అధికారులు ప్రజలకు అవగాహన కల్పించడంలో సమావేశం, ఠాం.. ఠాం వెయ్యలేని స్థితిలో కొనసాగుతున్నారని చర్చలు జోరందుకున్నాయి. మండల కేంద్రంలో 30 పడకల ఆస్పత్రి ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని లక్ష్యంతో ప్రభుత్వాలు పాటుపడుతుంటే అందులో పని చేసే డాక్టర్లు మాత్రం సమయపాలన పాటించకుండా రోగులకు సరైన వైద్యం చేయకుండా నిర్లక్ష్యం వహిస్తూ గ్రామాల్లో కూడా సరైన అవగాహన కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారని, ప్రస్తుతం గ్రామాల్లో నిర్వహిస్తున్న క్షయ వ్యాధి శిబిరాలను చూస్తేనే అర్థమవుతుంది. ఎందుకంటే వైద్య అధికారులు వచ్చే సమాచారాన్ని గ్రామంలో తెలియజేయకుండానే ఇష్టానుసారంగా ప్రవర్తిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మండల ప్రజా పరిషత్ కార్యాలయానికి సంబంధించిన ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శులు కూడా గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో చేపడుతున్న పనుల కూలీలకు వేసవికాలంలో అందించాల్సిన వసతుల కల్పనాల్లో ఏపీఓ పూర్తిగా విఫలమయ్యారనే చర్చలు కొనసాగుతున్నాయి. కూలీలకు నీరు, నీడ కూడా కల్పించలేని స్థితిలో అధికార యంత్రాంగం ఉందని గుసగుసలాడుతున్నారు. ఇందిరా క్రాంతి పథకం ద్వారా మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి ప్రభుత్వాలు ఎన్నో ప్రయత్నాలు చేసి రాయితీ పద్ధతిలో రుణాలు కల్పించిన గ్రామాల్లో ఏపీఎం సిబ్బంది అవగాహన లోపంతో మహిళలకు సమాజ అభివృద్ధిలో మహిళా పాత్రగా అభివృద్ధి దిశలో నడిపించాలని ఆలోచన సంకల్పం మర్చిపోయారని మరికొందరు విమర్శిస్తున్నారు. మండల రెవెన్యూ కార్యాలయంలో వివిధ పనులపై వచ్చే ప్రజలకు సరైన వసతులు కల్పనలు అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ప్రజలు విమర్శిస్తున్నారు.రిజిస్ట్రేషన్లు ఇసుక పర్మిషన్లు వివిధ పత్రాల పై వచ్చే పైకం ఎంతని మాత్రమే ఆలోచిస్తారే తప్ప ప్రజా సమస్యల పరిష్కారం దిశగా రెవెన్యూ అధికారులు ఆలోచించకపోవడం దురదృష్టకరమైన విషయమని మరికొందరు ఎద్దేవ చేస్తున్నారు. మూగజీవాల యోగక్షేమాలు చూడాల్సిన పశువైద్య అధికారులు, సిబ్బంది ఆడపాదడప వైద్యం చేస్తున్నారే తప్ప పూర్తిస్థాయిలో టీకాలు, సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు వహించకుండా వారి నిర్లక్ష్య ధోరణి కనబడుస్తున్నారని రైతులు మండిపడుతున్నారు. తెలంగాణ గ్రామీణ బ్యాంక్ అధికారులు వివిధ లోన్లు, ఇన్సూరెన్స్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించకుండా పైరవీకారులు ద్వారా నడిపించే క్రాప్ లోన్స్ అనే ధోరణితో ముందుకెళ్తున్నారే తప్ప బ్యాంక్‌కు సంబంధించిన వినియోగదారులకు లబ్ధి చేకూర్చే విషయాలను ప్రచారం చేయడంలో విఫలమయ్యారనే విమర్శలు వినిపిస్తున్నాయి. పేరుకు రైతు బ్యాంక్‌గా పేరుగాంచిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మహాజనసభ ఏర్పాటు విషయంలో కేవలం ద్వంద వైఖరితో అనుకూల వ్యక్తులను మాత్రమే తీసుకువచ్చి సభను సక్సెస్ చేయడంలో ఆ బ్యాంక్ సిబ్బంది దిట్ట అని చెప్పుకోవచ్చు. బ్యాంక్‌లో ఉండే సంఘ సభ్యులకు(సభ్యత్వ నమోదు పొందిన) వారికి గ్రామాల్లో ఎలాంటి సమాచారం అందించకుండానే బ్యాంకు సిబ్బంది డైరెక్టర్లతో స్థానికంగా ఉండే మరికొందరితో మహాజనసభను మామ అనిపిస్తారని విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. ప్రభుత్వ పథకాల ప్రచారం చేయడంలో నిర్లక్ష్యం వహించిన ఆయా శాఖల అధికారులపై ఉన్నతాధికారులు చర్యలు చేపట్టి ప్రజా వ్యవస్థలో ప్రతి విషయాన్ని ప్రజలకు చేరవేసేలా చర్యలు చేపట్టాలని మండల ప్రజలు వేడుకుంటున్నారు.

పత్రిక ప్రకటన ఇవ్వాలని చెప్పలేదు..



క్షయ వ్యాధి నిర్మూలన వైద్య శిబిరాలపై ఈనెల 4న సాయంత్రం మా సిబ్బందికి పై అధికారుల నుంచి నిర్వహించాలని సమాచారం వచ్చింది. నాకు మరుసటి రోజు తెలిసింది నేను ఏ పత్రికకు ప్రకటన ఇవ్వలేదు. ఇప్పటి నుంచి నిర్వహించే కార్యక్రమాలపై తప్పకుండా పత్రికకు, గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు, ఆశ వర్కర్లను సమన్వయం చేసుకొని ప్రభుత్వ వైద్య సంక్షేమాలు, వ్యాధుల పట్ల ప్రజలకు విస్తృత సమాచారం తెలిపేలా అవగాహన కల్పించే విధంగా విధులు నిర్వహిస్తాం.

-డాక్టర్ స్వప్న, మండలం వైద్యాధికారిని.

పత్రికలపై చిన్న చూపు చూడటం సరైన విధానం కాదు..



ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రధాన పాత్ర నిర్వహిస్తున్న పత్రికలకు ఆయా శాఖల అధికారులు ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉన్న పత్రికా రంగానికి ప్రభుత్వ అమలు చేస్తున్న పథకాల పట్ల ప్రకటనలు చేస్తూ, గ్రామస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించే విధంగా ఠాం.. ఠాం వేయించి ప్రజల్లోకి విస్తృత ప్రచారం చేరవేసేలా సంబంధిత శాఖ అధికారులు చొరవ చూపాలి.

- చింతల నాగరాజు, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి

ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా ప్రధాన కార్యదర్శి వర్ధం పర్వతాలు
- పెంట్లవెల్లి, కొల్లాపూర్, ఉప్పునుంతల, బల్మూరు, పెద్దకొత్తపల్లి మండలాల్లో సర్వేలు



నవతెలంగాణ-అచ్చంపేట

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా ప్రధాన కార్యదర్శి వర్ధం పర్వతాలు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అచ్చంపేట సీఐటీయూ కార్యాలయంలో సీపీఐ(ఎం) ముఖ్య కార్యకర్తల సమావేశం శివప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం సర్వే చేశారు. ఈనెల 7 నుంచి 31 వరకు ప్రజా సమస్యలపై సర్వేలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అచ్చంపేట పట్టణంలో ఉన్న ప్రజా సమస్యలపై ప్రజలతో సమస్యల సాధనకై సర్వేలు నిర్వహించి సమస్యలని అధికారులు దృష్టి తీసుకుపోయి పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దేశ నాయక్, మండల కమిటీ సభ్యురాలు నిర్మల, మండల టౌన్ నాయకులు సైదులు, నాయకులు శివ ప్రసాద్, రాములు, జిల్లా నాయకులు శంకర్ నాయక్ పాల్గొన్నారు.



పెంట్లవెల్లి : మండల పరిధిలోని గోప్లాపూర్ గ్రామంలో మంచినీళ్ల పైపులు లీకై రోడ్లపైకి నీళ్లు వస్తున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని సీపీఐ(ఎం) జిల్లా నాయకులు డి.ఈశ్వర్ అన్నారు. గురువారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో గోప్లాపూర్ గ్రామంలో సర్వే నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు కురుమయ్య, రాజు, బాలకృష్ణ, పుల్లమ్మ, వెంకటేష్, బాలమ్మ, ఆంజనేయులు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కొల్లాపూర్ : కొల్లపూర్‌లోని బీసీ కాలనీలో పేదలకు ఇండ్ల స్థలాలకు పట్టాలివ్వాలని, ఇచ్చిన వారికి మోకా చూపించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బి.శివ వర్మ డిమాండ్ చేశారు. గురువారం కొల్లాపూర్ మండల కేంద్రంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొల్లాపూర్ పట్టణంలో 7, 8వ వార్డుల పరిధిలో ఉన్న బస్సు డిపో పక్కన ఉన్న ప్రభుత్వ భూమి ఇండ్ల స్థలాల కోసం 1981లో కొనుగోలు చేసి నేటికీ అర్హులైన పేదలకు ఇంటి స్థలాలు పట్టాలిచ్చారు. కానీ మోకచూపకుండా కొంతమంది ప్రోత్సల్యంతో గత ప్రభుత్వం ఇండ్లు కట్టుకున్న పేదల ఇండ్లను కూల్చడం జరిగిందన్నారు. కార్యక్రమంలో టౌన్ కార్యదర్శి ఎండి.సలీం, జిల్లా కమిటీ సభ్యులు ఎం.తారాసింగ్, నాయకులు రాజు, నాగల లక్ష్మయ్య, పిట్టల రాంబాబు, కే.రాజు పాల్గొన్నారు.

ఉప్పునుంతల : గ్రామసభల ద్వారానే ఇందిరమ్మ, రేషన్ కార్డులను, పింఛన్లు తక్షణమే జారీ చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి చింతల నాగరాజు అన్నారు. ఉప్పునుంతల మండలం కాంసానిపల్లి గ్రామంలో గురువారం ప్రజా సమస్యల పట్ల సర్వే నిర్వహించారు. ప్రజా సమస్యలపై సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మార్చి 17న మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహించే మహాధర్నాలో ప్రజలంతా పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు కలమండల లక్ష్మయ్య, ఆలూరి రాములు, మాచర్ల రామస్వామి, మాచర్ల కిష్టయ్య, కాంపెల్లి శివ పాల్గొన్నారు.

బల్మూరు : బల్మూరు గ్రామ సమీపాన నిర్మాణం చేస్తున్న ఉమామహేశ్వర రిజర్వాయర్ గ్రామ రైతులు భూములు కోల్పోతున్న రైతుల అనుమతి



లేకుండానే.. సర్వేలు చేయడం సరైనది కాదని, ఏజెన్సీ ప్రాంతంలో ఫిఫ్త్ షెడ్యూల్ ఏరియా పిశా చట్టాన్ని పరిగణలోకి తీసుకొని గ్రామసభ నిర్వహించి.. తీర్మానం అనంతరమే అభివృద్ధి కార్యక్రమాలు రిజర్వాయర్ లాంటివి చేపట్టాలని చట్టాలు చెబుతుండగా చట్టానికి వ్యతిరేకంగా సర్వేలు చేపడుతున్న అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకొని రైతులకు న్యాయం చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి శంకర్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డిప్యూటీ తహసీల్దార్ కేశవులుకు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందజేశారు. బల్మూరు, అనంతవరం, అంబగిరి గ్రామాలకు సంబంధించిన రైతుల భూములు దాదాపుగా 1500 ఎకరాల భూమి కోల్పోతున్నారని, కోల్పోతున్న రైతులు అనుమతి లేకుండానే ప్రాజెక్టు పనులు వేగవంతం చేస్తూ సర్వేలు చేయడం తగదని వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు బాలయ్య మధు, శ్రీను, కృష్ణ, శంకర్ పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : మండలంలోని కల్వకోల్, గంట్రావుపల్లి గ్రామంలో గురువారం సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దశరథం ఆధ్వర్యంలో సీపీఐ(ఎం) బృందం స్థానిక సమస్యల పైన సర్వే నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు పెబ్బేటి శంకర్, ఈశ్వర్, సతీష్, ఎల్లయ్య, రాముడు, గంట్రావుపల్లి సీపీఐ(ఎం) నాయకులు సాయిరాం, వెంకటేష్, సిద్ధిరాములు, ఈశ్వర్, సతీష్, ఎల్లయ్య, రాముడు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

- వైద్య రంగంతో మాది విడదీయరాని బంధం
- విద్యార్థి దశలో ఎస్ఎఫ్ఐలో పనిచేశా
- అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నవతెలంగాణతో డాక్టర్ నూర్జాహాన్

రాతియుగం నుంచి రాకెట్‌యుగం దాక బిడ్డల పెంపకం నుంచి విమాన పైలట్ల దాక అన్ని రంగాలలో మహిళలు రానిస్తున్నారు. మనం చరిత్రను పరిశీలిస్తే.. ఝాన్సీరాణి, రుద్రమాదేవి వంటి వారు యుద్ధాలలో పాల్గొని విజయం సాధించిన విషయం జగమెరిగిన సత్యం. ఆధునిక సమాజంలో నేటికీ ఆడబిడ్డలకు ఆచారాలు, కట్టుబాట్లు, పేరుతో మహిళల ఎదుగుదలను నియంత్రిస్తున్నారు. వైద్యరంగంలో మా కుటుంబానిది విడదీయరాని పాత్ర ఉంది. విద్యార్థి దశలోనే వామపక్ష ఉద్యమాలవైపు పయనించాను. విద్యార్థి సంఘం అయిన ఎస్ఎఫ్ఐలో పనిచేస్తూ విద్యార్థి సమస్యల పరిష్కారం కోసం ఆందోళన చేశాం. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సమాజంలో సగభాగం ఉన్న మహిళలు వారి హక్కుల కోసం మెరుగైన సమాజం కోసం ఉద్యమించాలని డాక్టర్ నూర్జాహాన్ షేక్‌తో నవతెలంగాణ ప్రత్యేక ఇంటర్వ్యూ..

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

నవ : మీ కుటుంబ నేపథ్యం తెలియజేయండి?

డాక్టర్ : మా సొంత ఊరు దుత్తలూరు, ఉదయగిరి తాలూక, నెల్లూరు జిల్లా. మా నాన్న ఖాజారహతుల్లా షేక్, అమ్మ పీరాంబీ షేక్, భర్త డాక్టర్ సంపత్‌కుమార్, మాది ప్రేమ వివాహం. ఒక అన్నయ్య ఉన్నాడు. అన్నయ్య నాకంటే 12ఏళ్లు పెద్ద. నేను పుట్టేటప్పటికీ అన్నయ్య ఉన్నత పాఠశాలలో చదువుతుండేవారు.

నవ : మీ విద్యాభ్యాసం ఎక్కడ జరిగింది?

డాక్టర్ : 10 వరకు మా సొంత ఊరు దుత్తలూరులోనే పూర్తి చేశాను. తర్వాత ప్రభుత్వ జూనియర్ కళాశాల పొదిలిలో, జవహార్ భారతి కళాశాల కావలిలో పూర్తి చేశాను. విద్యాభ్యాసం అంతా ప్రభుత్వ విద్యాసంస్థలోనే కొనసాగింది. ఉపాధ్యాయులు, లెక్చరర్లు నామీద చూపిన ప్రేమ అపారమైనది. ప్రభుత్వ పాఠశాలలో చదివినా.. నేను మొదటి శ్రేణిలోనే ఉత్తీర్ణత సాధించానని చెప్పడానికి గర్వ పడుతున్నాను.

నవ : విద్యార్థి దశలో మీరు యూనియన్లలో పనిచేసిన సందర్భాలున్నాయా?

డాక్టర్ : నేను విద్యనభ్యసిస్తూనే ఎన్‌సీసీలో పనిచేశాను. ఆత్మరక్షణ కోసం కారాటే నేర్చుకున్నాను. మెడిసిన్ చదువుతున్న సమయంలో నేను వామపక్ష విద్యార్థి సంఘమైన ఎస్ఎఫ్ఐలో పనిచేశాను. చదువుతూ పోరాడు.. చదువుకై పోరాడు అనే నినాదంతో విద్యార్థులను చైతన్యం చేశాం. కర్నూల్ జిల్లాలో బీడీ కార్మికుల సమస్యల పరిష్కారానికై సమిష్టిగా కృషి పనిచేశాం. మెడికల్ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ కేబీ.కృష్ణమోహన్, ప్రొఫెసర్లు మా పని తీరును, చదువుని అభినందించేలా ఎస్ఎఫ్ఐ ఆర్గనైజేషన్ ఉందని వారు అభినందించేవారు. మెడికల్ కళాశాలల హాస్టల్‌లో నేను ఎస్ఎఫ్ఐ బ్యానర్ మీద ఎన్నికల్లో పోటీచేసి జనరల్ సెక్రటరీగా గెలిచాను. నేను సెక్రటరీగా గెలిచిన తర్వాత హస్టల్‌లో మౌలిక సమస్యల పరిష్కారం కోసం కృషి చేసి విద్యార్థులకు ఏ సమస్య రాకుండా చూశాను. హౌజ్ సర్జరిలో మహిళా ప్రతినిధిగా ఒక ఏడాది పాటు పనిచేశాను.

నవ : డాక్టర్‌గా మీ అనుభవాలు ఏమిటి?

డాక్టర్ : వైద్యవృత్తి నేపథ్యం కల్గిన కుటుంబం మాది. మా తాత కల్వంలో మందులు నూరి గుళికలు తయారు చేసి మా ప్రాంత ప్రజలకు వైద్యం చేసేవారు.



మా నాన్న, బాబాయి అప్పట్లో క్యాలిఫైడ్ మెడికల్ ప్రాక్టీషనర్‌గా పనిచేస్తూ.. వైద్యం అందించేవారు. మా నాన్న నాకు నాలుగేళ్లు నిండగానే చనిపోయారు. డాక్టరు కావాలని నా చిన్న నాటి నుంచి వుండేది. నా కోరికను బలపరిచి ప్రోత్సహించిన వారు చెంచు రామయ్య, బీకే.నాగేశ్వరరావు. ఉన్నత పాఠశాలలోనే నాకు డాక్టరు కావాలనే కోరికకు బీజం పడింది. తర్వాత ఇంటర్‌లో బాటనీ లెక్చరర్ నిర్మలానందకుమారి అత్యంత ప్రేమాభిమానాలతో నన్ను ప్రోత్సహించింది. వీరి వల్లనే మొదటి సారి రాసిన పరీక్షల్లోనే నాకు మెడికల్‌లో సీటు వచ్చింది. దత్తాత్రేయ శర్మ, నిర్మల వారి ఆశిస్సులు నాకు ఎల్లప్పుడూ ఉంటాయి. డాక్టర్‌గా అనుభవాలు అనేకం. వైద్య విద్య పూర్తయిన వెంటనే డాక్టర్ రామచంద్రారెడ్డి ప్యూపుల్స్ పాలీక్లీనిక్ అనబడే ఒక ట్రస్టు ఆస్పత్రిలో నెల్లూరు తర్ఫీదు పొందాను. నేడు మా శ్రీవారు డాక్టర్ సంపత్ ఆ పీపీసీ పౌండర్ డాక్టర్ రామచంద్రారెడ్డి ఆశయం అక్కడ తర్ఫీదు పొందిన తర్వాత వైద్యులు వైద్య సౌకర్యాలు లేని మారుమూల గ్రామాలలో వైద్యం చేయాలన్న వారి సూచన మేరకు మేము వైద్యవృత్తి కోసం నాగర్‌కర్నూల్ ప్రాంతాన్ని ఎన్నుకున్నాం.

నవ : నాగర్‌కర్నూల్ పట్టణానికి ఎప్పుడు వచ్చారు?

డాక్టర్ : 1991లో నాగర్‌కర్నూల్ పట్టణంలో ప్రగతి ఆస్పత్రిని ఏర్పాటు చేశాం. ఆ రోజులలో విద్యుత్, నీటి సమస్య చాలా ఎక్కువగా ఉండేది. సాయంత్రం ఆరయ్యిందంటే చాలు ఒక మనిషి కూడా బయట తిరిగే వారు కాదు. రవాణా సౌకర్యాలు సైతం లేవు. పురటి నొప్పులతో గర్భిణీలు ఎద్దుల బండిమీద వచ్చేవారు. అత్యవసర కేసులు అయితే కొంతమంది కార్లు, జీపులలో వచ్చేవారు. పేషెంట్లుకు రక్తం అవసరం అవుతుందని చెబితే కుటుంబ సభ్యులు కానరాకుండా పోయేవారు. మేమే రక్తం ఇచ్చి పేషెంట్లను రక్షించిన సందర్భాలు అనేకం ఉన్నాయి. ప్రమాదకరమైన కేసులు సైతం ధైర్యంగా చికిత్సలు చేసి ప్రాణాలు కాపాడాం. ప్రారంభం నుంచి నేటి వరకు మాపై ఈ ప్రాంత ప్రజలు అత్యంత ఆదరాభిమానాలతో చూసుకుంటున్నారు. మాపై చూపిన నమ్మకం వల్లనే మాకు మరింత శక్తిని మనోధైర్యాన్ని ఇచ్చింది. అరుదైన ఆపరేషన్లు అనేకం జరిగాయి. తల్లి గర్భ సంచిలో కాకుండా పొట్టలో పెరిగిన అరుదైన కేసును ఆపరేషన్ ద్వారా బాబును బయటకు తీశాం. ఇప్పుడా బాబు అల్లావుద్దీన్ 20ఏళ్లు ఉంటాయి. ఐఏఎస్ కావాలన్న తపనలో ఆయన ఉన్నారు.



నవ : ఈ ప్రాంతంలో ఎటువంటి వ్యాధులు వస్తుంటాయి?

డాక్టర్ : ఉమ్మడి రాష్ట్రంలో మిగితా జిల్లాలతో పోల్చితే మన దగ్గర ఏ చిన్న సమస్య వచ్చినా డాక్టర్లను సంప్రదిస్తారు. 1990 ప్రాంతంలో ప్రతి రోజు ఒక గర్భసంచి క్యాన్సర్ కేసు వచ్చేది. ఇప్పుడు చాల తగ్గిపోయాయి. డెంగీ, మలేరియా, టైపాయిడ్ వంటి వ్యాధులు అన్ని ప్రాంతాలలో లాగే ఉన్నాయి. సైకాలజిల్ సమస్యలు అధికంగా ఉన్నాయి.

నవ : మన ఆస్పత్రిలో విభాగాలు?

డాక్టర్ : జనరల్ కాన్పులు, కాన్పులు గాకుండా ఆపరేషన్లు, లాపరోస్కోపిక్ టీమ్ ఆప్ డాక్టర్స్ జనరల్ సర్జరీస్ చేస్తున్నాం. హైదరాబాద్ నుంచి సైతం వచ్చి నిపుణులు సేవలు అందిస్తున్నారు.

నవ : అభివృద్ధి చెందిన తీరు?

డాక్టర్ : మేము ఇక్కడ అంకిత భావంతో వైద్యం అందిస్తున్నాం. నిరంతర కృషి అన్ని వేళలా అందుబాటులో ఉంటున్నాం. డబ్బులు లేని పేదలకు వైద్యం అందించకుండా ఉన్న స్థితిని మేము ఏనాడు కల్పించలేదు.

నవ : మీ అభిరుచులు ఏమిటి?

డాక్టర్ : నాకు ఇష్టమైన పుస్తకం శ్రీశ్రీ రాసిన మహాప్రస్థానం, చలం గారి స్త్రీ, యండమూరి వీరేంద్రనాథ్, రంగనాయకమ్మ రాసిన సాహిత్యం అంటే ఇష్టం. వెన్నెలలో దాగుడు మూతలు, కబడ్డీ, నాజన్మ భూమి బంగారు భూమి వంటి పాటలు ఇష్టపడుతాను. మా ఇష్టమైన ప్రాంతం మా ఇల్లు తెలుపు అంటే ఇష్టం. అమ్మ, అన్నయ్యలు ఇష్టమైన వారు. నా చిన్నతనంలో ఆడపిల్లలను బయటకు పంపేవారు కాదు. అన్నయ్య, అమ్మ నా ఇష్ట ప్రకారం చదివించారు. అందుకే వారంటే నాకు అంత ఇష్టం.

నవ : ప్రస్తుత రాజకీయాలపై మీ అభిప్రాయం?

డాక్టర్ : నా చిన్నతనం నుంచి ఇప్పటి వరకు సమసమాజం వస్తుందని ఊహించాను. సకల జనుల సౌభాగ్యం, ఇప్పట్లో సాధ్యం కాదేమో అనిపిస్తోంది. ఇంతకంటే ఏమీ మాట్లాడలేను. సమాజాన్ని ముందుకు నడిపించాలంటే చరిత్రను పూర్తిగా అర్థం చేసుకోవాలి.

నవ : అంతర్జాతీయ మహిళా దినోత్సవంపై మీ అభిప్రాయం?

డాక్టర్ : సృష్టిలో ఒక అందమైన అద్భుతమైన శక్తి మహిళ అని చెప్పక తప్పదు. తల్లి గర్భంలో ఉన్నప్పుడే వత్తిడులను ఎదురుకునే శక్తి ఎక్కువగా మగ పిల్లలతో పోలిస్తే.. మహిళలకే ఎక్కువగా ఉంటుంది. జీవితంలో ఎక్కువగా ఆటుపోట్లను ఆమెనే ఎదురుకుంటుంది.అందుకే అంతర్జాతీయ మహిళా దినోత్సవంను ఆడ, మగ తేడా లేకుండా ప్రతి ఒకరు గౌరవించాలని నా ఉద్దేశ్యం. నా చిన్నతనంలో మహిళ లకు చదువు అవసరమా అనవసరమా అన్న చర్చ జరిగేది. ఒకప్పుడు స్త్రీకి ఓటు హక్కు ఉండేది కాదు. డాక్టర్ విద్య చదవడానికి అనుమతులు లేవు. సతీసహగ మనం, బాల్యవివాహాల వంటి అనేక అసాంఘీక చర్యలు ఉండేవి. మహిళలు పోరాటాల ద్వారా పురుషులతో సమానంగా హక్కులను సాధించుకుం టున్నారు. ఇప్పుడు డాక్టర్లుగా, ఇంజనీర్లుగా, సైంటిస్టులు, లాయర్లు, రాజకీయ వేత్తలు, వోమ గాయులు అధితర అన్ని రంగాలలో ఉన్నారు. అయితే పురుషాధిక్య సమాజంలో పురుషుల కంటే అధికంగా విధులు నిర్వహిస్తూ.. అదనంగా పిల్లల ను కనడం వారి బాధ్యత అత్యున్నతమైనది. అన్నింటిని బ్యాలన్సింగ్ చేస్తూ.. స్త్రీ బాగా అలసి పోతుంది. అందుకే కుటుంబ సభ్యుల సహకారం చాలా అవసరం. ఆడపిల్లలు కావాలని అనుకునే వారి సంఖ్య చాలా తక్కువగా ఉంటుంది. భ్రూణ హత్యలు పెరిగి పోతున్నాయి. బాల్య వివాహాలు, గృహ హింస, మగ పిల్ల వాడిని కనలేదని భార్య ను తరిమేయడం, స్త్రీలను అభద్ర భావానికి నెట్టివేయడం, చదువు, ఆహారం, పనుల్లోనూ వివక్ష చూపడం నేటికీ సాంఘీక దూరాచారాలు కొనసాగుతున్నాయి. ఎంత సాధించినా.. ప్రగతి తక్కువే అని చెప్పక తప్పదు. విజయం ఒక నీడ లాంటిది. దానిని పట్టుకునే ప్రయత్నం చేయవద్దు. సన్మార్గమనే వెలుగులో ముందుకు సాగుతుండే విజ యమనే నీడ మన వెంటే ఉంటుంది. ప్రతి మహిళ సమాజ హితం కోసం తోడ్పాలి.

డిజిటల్ లెర్నింగ్‌పై..
విద్యార్థులు అవగాహన పెంచుకోవాలి

- కలెక్టర్ సిక్తా పట్నాయక్





నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట మండలంలోని జాజాపూర్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదివే పిల్లలతో డిజిటల్ లేర్నింగ్ పొందిన విద్యార్థుల ప్రజెంటేషన్ చూసి కలెక్టర్ ప్రశంసించారు. గూగుల్ టూల్స్, ఈ మెయిల్, వివిధ యాప్స్ వినియోగంతో స్కూల్ ప్రాజెక్టులు చేయడం చాలా బాగుందని, గ్రామీణ విద్యార్థులకు డిజిటల్ వినియోగం పట్ల అవగాహన కల్పిస్తున్న డిజిటల్ ఈక్వటీ సంస్థ ఓంకార్, స్థానిక డిగ్రీ కళాశాల సెంటర్ విద్యార్థులను అభినందించారు. అన్ని టాపికల్స్ పై పిల్లలు మంచిగా నేర్చు కున్నారని కలెక్టర్, డీఈవో, హెడ్మాస్టర్ విద్యార్థులను అభినందించారు. స్ఫూర్తి డిగ్రీ కళాశాల పిల్లలకు పది రోజుల శిక్షణ ఇవ్వడం అభినందించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ గోవిందరాజు, ఎస్ ఓ సాగర్, తదితరులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్‌ను అభినందించిన ఎస్పీ



నవ తెలంగాణ - నారాయణపేట

జార?ండ్ రాజధాని రాంచీలో 68వ ఆల్ ఇండియా పోలీస్ డ్యూటీ మీట్లో తెలంగాణ పోలీసులు సత్తా చాటారు. తెలంగాణ పోలీస్ బృందం ఓవరాల్ టీమ్ ఛాంపియన్షిప్ తో పాటు అన్ని రాష్ట్రాల కంటే అత్యధిక పథకాలు సాధించి అగ్ర భాగాన నిలిచింది. అందులో నారాయణపేట కానిస్టేబుల్ చంద్రశేఖర్ గౌడ్ బాంబు డిస్పోజల్ టీమ్ నుంచి రూమ్ సెర్చింగ్‌లో ప్రతిభ కనబరిచి వీఐపీ రూమ్ సెర్చింగ్ ఈ వెంట్‌లో ప్రతిభ కనబరిచి సెకండ్ పొజిషన్లో ట్రోఫీ సొంతం చేసుకున్నారు. అందులో జిల్లా నుంచి పాటిస్పేట్ చేసి ప్రతిభ కనబరచిన కానిస్టేబుల్ చంద్రశేఖర్ గౌడ్ గురువారం ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కానిస్టేబుల్ ను అభినందించి ప్రశంసా పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ నరసింహ, పీసీ చంద్ర శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మక్తల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా రామ్‌లాల్

నవతెలంగాణ - మక్తల్



మక్తల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా రామ్‌లాల్ గురువారం పదవీ బాధ్యతలు స్వీక రించారు. ఆయన ఇంతకుముందు నారాయణపేట ఎస్పీ సీఐ గా విధులు నిర్వర్తిస్తూ బదిలీపై మక్తల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా రావడం జరిగింది. అనంతరం మక్తల్ సీఐ రామ్ లాల్ మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో ప్రజలకు అందు బాటులో ఉంటూ శాంతిభద్రతలు పరిరక్షిస్తూ మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటమని అన్నారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహించే వారిపై కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని ఈ సందర్భంగా సీఐ హెచ్చరించారు.

సాగునీరు విడుదల





నవతెలంగాణ - మక్తల్

మక్తల్ మండలం సంగంబండ రిజర్వాయర్ లెఫ్ట్ హై లెవెల్ కెనాల్ నుంచి పంటపొలాలకు స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి గురువారం సాగునీటిని విడుదల చేశారు. ఈ నేపథ్యంలో రైతులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గణేశ్ కుమార్ , మాజీ సర్పంచ్ చంద్రకాంత్ గౌడ్ ప్రభుత్వ అధికారులు, పలు గ్రామాల రైతులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

హాస్టల్ భవనం కిటికీలకు జాలీల ఏర్పాటు



నవ తెలంగాణ - ఊట్కూర్

మండల కేంద్రంలోని ఎస్సీ హాస్టల్ భవనంలో దోమలు రాకుండా(దోమల నివారణ కోసం) గురువారం భవనం చుట్టూ ఉన్న కిటికీలకు జాలీలు బిగించే పనులు చేయించడం జరిగిందని హాస్టల్ వార్డెన్ జగదీశ్వర్ రెడ్డి తెలిపారు. హాస్టల్ విద్యార్థులకు దోమల బారిన పడకుండా కిటికీలకు జాలీలు బిగించడం జరిగిందని పేర్కొన్నారు.

జాతీయ మెగా లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

- సీఐ శివ శంకర్

నవతెలంగాణ - నారాయణపేట



ఈ నెల 8వ తేదీన జాతీయ మెగా లోక్ అదాలత్ ను కక్షి దారులు సద్వినియోగం చేసుకోవాలని నారాయణపేట సీఐ శివ శంకర్ గురువారం ఒక ప్రకటనలో కోరారు. జాతీయ మెగా లోక్ అదాలత్ సందర్భంగా రాజీ పడ దగిన కేసులలో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబ పరమైన నిర్వాహణ కేసులు, రోడ్డు ప్రమాదాల కేసులు, చిన్న చిన్న దొంగతనాల కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్, టౌన్ న్యూసెన్స్ కేసులు, బ్యాంకు రికవరీ, టెలిఫోన్ రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసులు ఇతర రాజీ పడ దగిన కేసుల్లో కక్షి దారులు రాజీ పడాలని సూచించారు. రాజీ మార్గం రాజ మార్గమని చిన్న,చిన్న కేసు లతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృధా చేసుకోవద్దని, న్యాయ శాఖ ఇచ్చిన అవకాశాన్ని నారాయణపేట సర్కిల్ పరిధిలోని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా కేసుల సత్వర పరిష్కారం చేసుకోవచ్చని సీఐ తెలిపారు.

లక్ష్యానికి దూరంగా.. క్రీడా ప్రాంగణాలు

- గ్రామాలకు దూరంగా.. క్రీడా ప్రాంగణాలు
- జీ.పీలకే పరిమితమైన క్రీడా సామగ్రీ
- నిరూపయోగంగా క్రీడాప్రాంగణాలు
- క్రీడాప్రాంగణాలను వినియోగంలోకి తీసుకురావాలని క్రీడాకారుల వేడుకోలు

నవ తెలంగాణ - ఊట్కూర్

ప్రభుత్వ లక్ష్యానికి తెలంగాణ క్రీడా ప్రాంగాణం దూరం అవుతున్నాయని గత బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామీణ క్రీడాకారులకు క్రీడలను ప్రోత్సహించాలని ఉద్దేశంతో గ్రామీణ యువతకు క్రీడలపై నమ్మకం పెంచాలని క్రీడా కారులు క్రీడలు రాణించి ఉన్నత స్థానాలకు ఎదిగే విధంగా చూడాలని ఉద్దేశంతో 2022 తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసింది. గత ప్రభుత్వ లక్ష్యం మంచిదే కానీవసతుల కల్పన అలాగే క్రీడ ప్రాంగణాలు కొన్ని గ్రామాల్లో ఉపయోగంగా లేకపోవడంతో ప్రభుత్వ లక్ష్యానికి దూరంలో క్రీడా ప్రాంగణాలు ఉన్నాయని విమర్శలు లేక పోలేదు. క్రీడాకారుల ఆటల కోసం లక్షలాది రూపాయలు వెచ్చించి కొనుగోలు చేసిన క్రీడా పరికరాలు గ్రామ పంచాయతీ పరిధిలో ఉండాల్సి ఉండగా కొన్ని గ్రామ పంచాయతీ భవనాలకే పరిమితమయ్యాయి. మరికొన్ని గ్రామాలలో ప్రస్తుతం అవి ఎక్కడ ఉన్నాయో తెలియని పరిస్థితి ఏర్పడిందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. మండలంలో 23 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. మండలంలో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేశారు .గతంలో గ్రామ పంచాయతీలకు కేసీఆర్ స్పోర్ట్స్ క్రికెట్ కిట్ వాలీబాల్ తదితర ఆటలకు ఉపయో గకరంగా క్రీడ కిట్‌ను గ్రామ పంచాయతీలకు అందజేశారు. క్రీడా కిట్స్ పంచాయతీ కార్యదర్శుల పరిరక్షణలో క్రీడా పరికరాలు భద్రపరచాలి. క్రీడాకారులు క్రీడాలు ఆడిన తర్వాత తిరిగి గ్రామ పంచా యతీకి అప్పగించాల్సిన ఉంటుందని సమాచారం.ఇలాంటి పరిస్థితి మండలంలోని కొన్ని గ్రామా లలో కనిపించడం లేదని క్రీడ కిడ్స్ ఎక్కడున్నాయో తెలి యని పరిస్థితి ఏర్పడిందని విమర్శలు వ్యక్తమ వుతున్నాయి. మరోపక్క కొన్ని గ్రామ పంచాయతీలలో పాఠశాల ఆవరణంలో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసి పాఠశాలలకు కిడ్స్ అందజేసినట్లు తెలు స్తోంది. ఏది ఏమైనా క్రీడా కారులకు ఉపయో గకరంగా ఉండాలని ఉద్దేశంతో గత ప్రభుత్వం క్రీడా కిడ్స్ పంపిణీ చేసిన క్రీడాకారులకు అందుబాటులో ఉంచాలని ఉద్దేశంతో పంపిణీ చేసింది. పూర్తి స్థాయిలో క్రీడా ప్రాంగణాలు ఉపయోగంలో లేకపో వడంతో మరోపక్క క్రీడాకారులు ఆటలకు దూరమయ్యే పరిస్థితి నెలకొన్నదని స్థానికులు పేర్కొంటున్నారు.క్రీడా ప్రాంగాణాలను ఎవరూ పట్టిం చుకోకపోవడంతో క్రీడా పరిక రాలు పూర్తిస్థాయిలో ఎక్కడ ఉన్నాయో తెలియని పరిస్థితి ఏర్పడిందని విమర్శలు వస్తు న్నాయి. మరో పక్క కొన్ని గ్రామ పంచాయతీలలో తెలంగాణ క్రీడా ప్రాంగణం క్రీడాకా రులకు అందుబాటులో లేకుండా గ్రామాలకు దూరంలో ఏర్పటు చేయడంతో అవి



నిరూపయోగంగా మారిపో యాయని, కొన్ని క్రీడా ప్రాంగణంలో నర్సరీ ఏర్పాటు చేసి నట్లు ప్రజలు విమర్శిస్తున్నారు. కొన్ని గ్రామ పంచా యతీలలో క్రీడా ప్రాంగణాలు వినియోగంలో లేకపోవడంతో దిష్టిబొమ్మలుగా మారిపోయాయి. కొన్ని గ్రామ పంచా యతీలలో తమకు అనుకూలంగా ఉన్నవారికి గత గ్రామ పంచాయతీ పాలకవర్గం క్రీడ కిట్లు కట్టబెట్టినట్లు ప్రజలు చర్చించు కుంటున్నారు. మండలంలోని మల్లేపల్లి, సమస్తాపూర్ గ్రామాలకు దాదాపు కిలోమీటర్ దూరంలో క్రీడా ప్రాంగణంలో ఏర్పాటు చేయడంతో క్రీడాకారులు క్రీడా ప్రాంగణంకు వెళ్లడానికి ఆసక్తి చూయించకపోవడంలేదని సమాచారం. క్రీడాకారులకు క్రీడా ప్రాంగణలు అనువైన చోట నిర్మాణాలను చేపట్టకపోవడంతో కొన్ని గ్రామాలలో క్రీడా ప్రాంగణాలు వినియోగంలో లేకుండా పోయాయని విమర్శలు ఉన్నాయి. దీంతో క్రీడాకారులు ఉనికిని కోల్పోయే అవకాశం లేకపోలేదని ప్రజలు అభిప్రాయం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి క్రీడా కారు లకు ఎప్పటికీ అందుబాటులో పూర్తిస్థాయిలో క్రీడా కిట్‌లు ఉండేటట్లు చూడాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని మండల ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలి

- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్

నవ తెలంగాణ - నారాయణపేట



పెరుగుతున్న ధరలకనుగుణంగా 73 షెడ్యూల్ ఎంప్లాయిమెంటు పరిధిలో ఉన్న కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ డిమాండ్ చేశారు. నారాయణపేట జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పార్కు దగ్గర సిఐటియు ఆధ్వర్యంలో గురువారం ఉద్యోగ కార్మికుల ధర్నాలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ పాల్గొని మాట్లాడారు. 73 షెడ్యూల్ ఎంప్లాయిస్మెంటు పరిధిలో పనిచేస్తున్న కోటి 20 లక్షల మందికి వర్తించే జీవోలను పెరుగుతున్న ధరలకను గుణంగా 2012 నుంచి ఇదివరకు వరకు సవరించలేదని ఆందోళన వ్యక్తం చేశారు. పెరుగుతున్న ధరలకనుగుణంగా కనీస వేతన జీవోలను సవరించి కనీస వేతనం రూ.26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2014 నుంచి 2023 వరకు కనీస వేతనం ప్రతిపాదనలకే పరిమితం చేసిం దన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నేటి కాంగ్రెస్ ప్ర భుత్వం యజమానులకు అనుకూలంగానే వ్యవహ రిస్తున్నా యన్నారు. పారిశ్రామిక యజమ నులకు లాభాలు కూడ పెట్టెందుకే కనీస వేతన జీఓలను సవరించడం లేదని ఆరోపించారు. కనీస వేతన సలహా మండలంలో ప్రభుత్వ భజన పరులకే స్థానం కల్పించి కార్మికుల పక్షాన పోరాడే సిఐటియు వంటి కార్మిక సంఘాలను విస్మరించారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న నాలుగవ కార్మిక కోడ్లు ఏప్రిల్ నుంచి అమలు కాబోతున్నాయని ఇవి అమలు అయితే కార్మికులు కనీస హక్కులను కోల్పోతారని కనీస వేతనం అడిగె హక్కు, సంఘం పెట్టుకునే హక్కు కోల్పోయే ప్రమాదం నెల కుంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికులను బానిసత్వంలోకి నెట్టే నాలుగు కార్మిక కోడ్లను వెనక్కి నెట్టేందుకు కార్మిక వర్గం ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ధర్నాలు సిఐటియు జిల్లా అధ్యక్షులు జీ.వెంకట్రామరెడ్డి, జిల్లా కార్యదర్శి బాల్ రామ్, మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకులు విజయ వర్ధన్ రాజు, ఉపాధి హామి పథకం క్షేత్ర సహాయకుల సంఘం జిల్లా నాయకులు ప్రసాద్, మాణికప్ప, వీఓఏ ల జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు మాట్లాడారు. అనంతరం నారా యణపేట కలెక్టరేట్ ఏఓ జయసుధకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బాబు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి సాయిలు బీసీ సంక్షేమ హాస్టల్ వర్కర్స్ యూనియన్ నాయకురాలు కృష్ణ మడివాల్ ,ఉమాదేవి లక్ష్మీదేవి ,104 ఆరోగ్యశ్రీ ఉద్యోగ నేతలు భాస్కర్ హమాలీ యూనియన్ నాయకులు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల కృషి అభినందనీయం

- కాంప్లెక్స్ హెచ్ఎం

నవ తెలంగాణ - ఊట్కూర్



విద్యార్థులలో ఆర్ట్ . క్రాఫ్ట్ నైపుణ్యాలు ఆర్ట్ క్రాఫ్ట్ ఉపాధ్యాయుల కృషి అభినందనీయమని పెద్దజట్రం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు గౌర మ్మ అన్నారు. గురువారం మండల పరిధిలోని బిజ్వార్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆపార్ నమో దు ప్రగతిని పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు మహేష్ కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు . పాఠశాలలో ఈ విద్యా సంవత్సరం ప్రారంభం నుంచి 6 7 8 9 తరగతిలో విద్యార్థులు గీసిన చిత్ర పటా లను క్లఫ్ట్ నైపుణ్యాలను పరిశీలించి ఉత్తమ ప్రతిభకనబరిచిన విద్యార్థులకు అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు కష్టంగా కాకుండా ఇష్టంగా చదివి మంచి ప్రయో జకులై ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు. విద్యార్థులకు ఉత్తమ సహ పాఠ్య కార్యక్రమాలైన చిత్రలేఖన క్రాఫ్ట్ నైపుణ్యాలను వెలికి తీయడంలో కృషి చేసిన ఉపాధ్యాయులైన హర్షత్ మనోహర్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుల బృందం మహేష్ కుమార్ , రమేష్ , గోపాల్ , నాగరాజు, గజ లప్ప , నరేష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

నవతెలంగాణ - తిమ్మాజిపేట



మండల కేంద్రంలోని వాల్మీకి నగర్‌లోని ప్రాథమిక పాఠశాలలో గురువారం విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. మండల విద్యాధికారిగా అయేజన్ , ప్రధానోపాధ్యాయులుగా అనూష, ఉపాధ్యాయులుగా సాయిప్రసాద్, నందగోపాల్, పద్మ వర్షిత, భవాని, సాయి ప్రసాద్ కావ్య, బాల వర్ధన్, పవిత్ర, వర్షిత్, శిరీష, విష్ణువర్ధన్, వైష్ణవి లు వ్యవహరించారు.కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు జైపాల్ రెడ్డి ఉపాధ్యాయులు , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన, రక్త పరీక్షలు



నవతెలంగాణ - పెద్దకొత్తపల్లి

మండల కేంద్రంలోని బస్టాండ్‌లో ఆవరణలో వై ఆర్ జెయకర్, ఎమ్మార్‌టీఎస్ సంస్థల ఆధ్వర్యంలో మిషన్ 195 ప్రోగ్రామ్ లో భాగంగా గురువారం మండలానికి వచ్చే ప్రజలకు, గ్రామ ప్రజలకు అవగాహన, రక్త పరీక్షలు నిర్వహించినట్లు సూపర్‌వైజర్ రామకృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా దాదాపు 80 మందికి పరీక్షలను నిర్వహించినట్లు తెలిపారు. పరీక్షలను గోప్యంగా ఉంచి, ఉచితంగా నివారణ మందులను అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం ఆర్ ఎస్ ఆర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సూర్య, ఎం ఎస్ డీఎస్ సంస్థ మేనేజర్ శివ, లింకు వర్కర్ నాగరాజు పీ ఈ రాధిక ఓ ఆర్ డబ్ల్యు భాలపీరు, ఈసీడీ ఐ సి కౌన్సిలర్ సురేందర్ గౌడ్, పీ. రాధిక తదితరులు పాల్గొన్నారు.

24 గంటల పాటు నీటి సరఫరా నిలిపివేత

నవతెలంగాణ - నారాయణపేట

మార్చి 8 , 2025న ఉదయం 6 గంటల నుంచి మార్చి 9, 2025 ఉదయం 6 గంటల వరకు 24 గంటల పాటు నీటి సరఫరా నిలిపి వేయడం జరుగుతుందని కార్యనిర్వాహక అభియంత మిషన్ భగీరథ గ్రేట్ డివిజన్ అధికారి పుట్ట వెంకటరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మన్యం కొండ నుంచి మరికల్ పోయే దారిలో దేవరకద్ర అర్చ్ వద్ద మిషన్ భగీరథ పైపులైన్ లీకేజీ అవుతున్నదున లీకేజీ పైపులు తీసి కొత్త పైపులు అమర్చటానికి నీటి సరపరా నిలిపివేయడం జరుగుతుందని తెలిపారు. పనులు పూర్తి కావడానికి దాదాపు 24 గంటలు పడుతుందని తెలిపారు. దీంతో నీటి సరపరా నిలిపి వేయడం జరుగుతుందని పేర్కొన్నారు. మన్యంకొండ నీటి శుద్ధి కేంద్రం నుంచి నీటి సరపరా అయ్యే దేవరకద్ర, నారాయణపేట, మక్తల్ ఆసెంబ్లీ నియోజకర్వాగ్గాలలోని (దేవర కద్ర, నర్వ, మరికల్, ఊట్కూర్, నారాయణపేట, దామరగిద్ద మండలాలు పూర్తిగా , కౌకుంట్ల, చిన్నచింతకుంట, మక్తల్, దన్వాడ మండ లాలు పాక్షికంగా, మక్తల్, నారాయణపేట మున్సిపాలిటీలు పూర్తిగా మొత్తం 245 గ్రామాలకు, 2 మున్సిపాలిటీలకు నీటి సరపరా ఉండదని సూచించారు. ప్రజలందరూ ఈ విషయంను గమనించి సహకరించాలని కోరారు.

నేడు ధర్నా

నవ తెలంగాణ - నారాయణపేట

సంయుక్త కిసాన్ మోర్చ (ఎస్ కె ఎమ్) ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని స్వామి వివేకానంద మున్సిపల్ పార్కు దగ్గర శుక్రవారం ధర్నా నిర్వహిస్తున్నట్లు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్య గౌడ్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్‌రామ్ గురువారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. పార్టీ సభ్యులు, ప్రజాసంఘాల సభ్యులు అధికసంఖ్యలో హాజరై ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.


ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



నవ తెలంగాణ - నారాయణపేట

నారాయణపేట మండలం కోటకొండ గ్రామంలోని చైతన్య ప్రైవేట్ పాఠశాల విద్యార్థులు గురువారం స్వయం పరిపాలన దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. తోటి విద్యార్థులకు చక్కగా పాఠాలు బోధించారని, పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు. కలెక్టర్‌గా కావ్య శ్రీ, ప్రిన్సిపాల్‌గా అశ్విని, డీఈవోగా ముబ్బ సిర్, ఎంఈఓగా మణికంఠ, అడిషనల్ కలెక్టర్‌గా కార్తీక్ విధులు నిర్వహించారు. వీరందరికీ పాఠశాల ఉపాధ్యాయ బృందం ప్రత్యేక అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం ప్రతాప్, వెంకటయ్య, అనిత, సరళ, ధర్మవతి, సునీత మహేశ్వరి, ఎం.అనిత, నరేష్, పూజ, రాజమణి, కళావతి తదితరులు పాల్గొన్నారు.

రూ.20 లక్షల చెక్కు అందజేత



నవ తెలంగాణ - ఊట్కూర్

మండలంలోని నిల్‌గుర్తి గ్రామానికి చెందిన శంకర్ యాక్సిడెంట్లు మరణించారు. దీంతో మరణించిన వ్యక్తి ఎస్ బీ ఐ ఊట్కూర్ బ్రాంచ్ లో లైఫ్ ఇన్సూరెన్స్ కట్టడంతో అయన భార్య కుర్వ లక్ష్మి కి రూ. 20 లక్షల చెక్‌ను బ్యాంక్ మేనేజర్ ఇన్సూరెన్స్ మేనేజర్ గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్బీఐ రెగ్యులర్ మేనేజర్ అనిల్ కుమార్ , ఎస్ బీ ఐ బ్యాంక్ మేనేజర్ , ఫీల్డ్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి రూ.10వేల ఆర్థికసాయం

నవతెలంగాణ - పెద్దకొత్తపల్లి

యాపట్ల గ్రామానికి చెందిన సింగోటం కృష్ణయ్య గౌడ్ గత వారం రోజుల క్రితం మృతి చెందాడు. ఈ కుటుంబం చాలా పేదరికంలో ఉందని మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ వెంటనే స్పందించి గురువారం మృతుని స్వగ్రామమైన యాపట్ల గ్రామానికి చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించి దశదిన కర్మలకు పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణ గౌడ్, సీతారాం నాయక్ కృష్ణ గౌడ్, జాంగిర్, పరమేష్ గౌడ్, బాలపీరు, బాలచందర్, శ్రీశైలం, వెంకటేష్, జెట్టి రాజల్, శ్రీశైలం,విష్ణు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలను విడుదల చేయాలి

- జిల్లా అధ్యక్షుడు బీచుపల్లి



నవతెలంగాణ - జోగులంబ గద్వాల

104 ఉద్యోగులకు పెండింగ్లో ఉన్న 4 నెలల వేతనాలు వెంటనే విడుదల చేయాలని తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ అనుబంధం) జిల్లా అధ్యక్షుడు బీచుపల్లి డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలో డీఎంహెచ్ఓకు వినతిపత్రం సమర్పి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 నవంబర్ నుంచి ఇప్పటివరకు 104 లో పనిచేస్తున్న ఉద్యోగులకు వేతనాలు ఇవ్వడం లేదని అన్నారు. వేతనాలు అందక కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొ ంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.104 ఉద్యోగులను డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ పరిధిలో ఉన్న కాలేజీల్లో ఆసుపత్రులలో సర్దుబాటు చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని అన్నారు. ఇప్పటివరకు ప్రభుత్వం ఇచ్చిన అమలు చేయడానికి ఎలా ంటి ఉత్తర్వులు జారీ చేయలేదని అన్నారు. ఒకవైపు వేతనాలు రాక ఇబ్బం దులతో పాటు ఉద్యోగ భద్రత లేక తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నామని, తక్షణమే పెండింగ్ వేతనాలను విడుదల చేసి ఉద్యోగులను స్థానిక జిల్లాలోకి సర్దుబాటు చేస్తూ డీఎంఈ పరిధిలోకి మార్చు తూ ఉత్తర్వులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీహరి శేఖర్ మణికంఠ చాంద్ పాషా ధనలక్ష్మి అతిక్ హమ్మద్ సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి : ఎంఈఓ



నవ తెలంగాణ - ధరూర్

పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎంఈఓ రవీంద్రబాబు సూచించారు. గురువారం జోగులాంబ గద్వాల జిల్లాలోని అల్లాపాడు గ్రామ ఎంపీహెచ్ఎస్ను ఎంఈఓ రవీంద్రబాబు సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ విద్యా ర్థులకు భోజనం రుచికరంగా చేయాలని వంట ఏజెన్సీ వారికి సూచించారు. పదవ తరగతి ప్రీ ఫైనల్ పరీక్షను పరిశీలించి అన్ని పరీక్షలకు హాజరుకావాలని, సమయం తక్కువగా ఉన్నందు న అన్ని విషయాలను బాగా చదివి సమయాన్ని వృధా చేయకుండా చదివి వందశాతం పాస్ కావాలని విద్యార్థులకు సూచి ంచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆపార్ నెంబర్ నమోదు చేయాలి : ఎంఈఓ



నవతెలంగాణ - ధరూర్

ధరూరు మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల కురవ వీధి ధరూర్లో విద్యార్థుల మండల విద్యాధికారి రవీంద్రబాబు గురువారం అభ్యసన సామర్థ్యాలను పరిశీలించి ఉపాధ్యాయులు ప్రార్థన సమయానికి హాజరుకావాలని సూచించారు. పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అపార్ నంబర్ చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. కొత్తపాలెం తండా ప్రాథమిక పాఠశాలను సందర్శించి స్వయం పరిపాలన దినోత్సవంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షలు

నవతెలంగాణ - గట్టు

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం ఇంటర్మీడియట్ పరీక్షలు గురువారం రెండో రోజు కొనసాగాయి. సెకండ్ ఇయర్ విద్యార్థులు జనరల్ 287 మంది విద్యార్థులకు గాను 280 మంది విద్యార్థులు హాజరయ్యారు. అలాగే ఒకేషనల్ విద్యార్థులు 65 మంది విద్యార్థులకు గాను 62 మంది విద్యార్థులు హాజరైనట్లు చీఫ్ సూపరిండెంట్ కె హెచ్ డీ రాజు , డిపార్ట్మెంట్ ఆఫీసర్ కాశీ విశ్వనాథ్ తెలిపారు.

తండ్రి చనిపోయినా..

దుఃఖంతో పరీక్షకు హాజరైన విద్యార్థి

నవ తెలంగాణ- అలంపూర్



తండ్రి చనిపోయిన దుఃఖంతో ఇంటర్ పరీక్షకు హాజరయ్యాడు ఓ విద్యార్థి. అలంపూర్ మండల పరిధిలోని లింగరవాయి గ్రామానికి చెందిన మహబూబ్ బాషా (50) మధ్యాహ్నం అనారోగ్యంతో మృతి చెందాడు. దేవరకద్రలోని ప్రభుత్వ కళాశాలలో ఇంటర్ రెండవ సంవత్సరం చదువ ుతున్న మృతుని కుమారుడు ఎస్.కె సమీర్ తన తండ్రి మరణించిన దుఃఖంతో పరీక్ష కేంద్రానికి హాజరై పరీక్ష రాసిన అనంతరం తన సొంత గ్రామమైన లింగరవాయి గ్రామానికి వెళ్లి తండ్రి అంతక్రియలో పాల్గొన్నారు. విద్యార్థిని చూసిన గ్రామ స్తులు, కుటుంబ సభ్యులు మరింత బాగోద్వేగానికి గురయ్యారు.

హత్య కేసుపై.. విచారణ

నవతెలంగాణ - గట్టు

మండలంలోని లింగాపురం గ్రామంలో కొన్నిరోజుల క్రితం వడ్డేపల్లి మండలం శాంతినగర్లో జరిగిన హత్య కేసు విచారణలో భాగంగా శుక్రవారం డీఎస్పీ మొగలయ్య గ్రామానికి చెందిన నర్సింలు బులోరా వాహన పత్రాలు మొబైల్ ఇతర ఆధారాలను డీఎస్పీ సేకరించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ వాహనాన్ని పోలీస్ స్టేషన్కు తరలించామన్నారు. వాహనానికి సంబంధించిన పత్రాలను మొబైల్తో పాటు నరసింహులును అదుపులోకి తీసుకున్నామన్నారు. హత్య కేసుపై పూర్తిస్థాయిలో విచారణ చేపడతామని అన్నారు. డీఎస్పీతో పాటు గట్టు ఎస్ఐ కేటీ మల్లేష్ , పోలీస్ సిబ్బంది ఉన్నారు.



బహిరంగ ప్రదేశాల్లో ..

మద్యం సేవిస్తే కఠిన చర్యలు తప్పవు : ఎస్ఐ



నవతెలంగాణ - గట్టు

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని గట్టు మండల ఎస్ఐ కేటీ మల్లేష్ గురువారం తన కార్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ...మండల కేంద్రంలో ఎక్కడైనా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం చట్టరీత్యా నేరమని, పట్టుబడితే కఠిన చర్యలు తప్పవని మండల ప్రజలకు హెచ్చరించారు. రోడ్ల వెంబడి బహిరంగ ప్రదేశాల్లో కొంతమంది మద్యం సేవిస్తూ ప్రజలకు ఆటంకం కలిగిస్తే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఇందు కోసం తాను ప్రతిరోజూ పెట్రోలింగ్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. నిబంధనలకు వ్యతిరేకంగా ఆటోలో అత్యధిక సంఖ్యలో ప్రయాణికులను ఎక్కించుకొని ప్రయాణం చేస్తు న్నారని, అలాంటి వారిపై కూడా చర్యలు తీసుకుంటామన్నారు. లైసెన్సు లేకు ండా ప్రయాణికులను తరలించే వారిపై కూడా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

పీఎం విశ్వకర్మ యోజన పథకాన్ని..

సద్వినియోగం చేసుకోండి : కలెక్టర్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

సాంప్రదాయ చేతివృత్తుల వారు ఆర్థికంగా మరింత స్థిరపడేందుకు రూపొందించిన పీఎం విశ్వకర్మ యోజన పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ సూచించారు. గురువారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్లో పీఎం విశ్వకర్మ పథకంపై ఒక రోజు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అంతరించిపోతున్న చేతి, కుల వృత్తుల వారికి చేదోడుగా ఉండాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం పీఎం విశ్వ కర్మ యోజన పథకాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందని అన్నారు. కులవృత్తులపై ఆధారపడి జీవించే వారిలో సామర్థ్యాన్ని పెంచి, నైపుణ్యాభివృద్ధి ద్వారా ఉత్పాదకత, నాణ్యత, ఉత్పత్తులను మెరుగుపరచి, ఆర్థికంగా చేయూతనిస్తూ జీవనోపాధిని అభివృద్ధి చేయడమే ఈ పథకం లక్ష్యమని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం కమ్మరి, కుమ్మరి, వడ్రంగి, కంసాలి, చాకలి, మంగలి, ఉప్పరి, ఎరుకల, దర్జీ తదితర 18 కుల వృత్తుల వారికి సూక్ష్మ, చిన్న, మధ్యతరహా వ్యాపారాల ద్వారా ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు శిక్షణతో పాటు రుణాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ పథకంలో చేరడం ద్వారా విశ్వకర్మ సర్టిఫికెట్, ఐడీ కార్డుతో పాటు నైపుణ్యాభివృద్ధి శిక్షణ, టూల్ కిట్లు, రుణ సదుపాయం, డిజిటల్ లావాదేవీల ప్రోత్సాహం, మార్కెటింగ్కు మద్దతు లభిస్తుందని తెలిపారు.18 సంవత్సరాలు పైబడిన కుటుంబంలో ఒకరు మాత్రమే అర్హులని, ఎలాంటి విద్యార్హత లేకున్నా పేరు నమోదు చేసుకోవచ్చని, కుటుంబంలో ప్రభుత్వ ఉద్యోగి ఉండరాదని ఈ సందర్భంగా పేర్కొన్నారు. విశ్వకర్మగా పేరు నమోదు కొరకు సమీపంలోని కామన్ సర్వీస్ సెంటర్ ద్వా రా ఆన్ లైన్లో రేషన్ కార్డు, ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ బుక్, మొబైల్ నెంబరుతో రిజిస్టర్ చేసుకోవాలని, ఈ దరఖా స్తులను గ్రామ పంచాయతీ స్క్రీనింగ్ చేసి జిల్లా స్థాయి అమలు కమిటీకి పంపుతుందని తెలిపారు. ఎంపికైన వారికి రెండు రకాలుగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ప్రాథమిక నైపుణ్యం ద్వారా 5 నుంచి 7 రోజులు, అధునాతన నైపు ణ్యాన్నికి 15 రోజులు శిక్షణ అందిస్తూ శిక్షణ కాలంలో ప్రతి రోజు రూ. 500 భృతి ఇవ్వడంతో పాటు శిక్షణ అనంతరం రూ.15 వేల రూపాయల విలువైన టూల్ కిట్లు, ధ్రువీకరణ పత్రం అందజేయడం జరుగుతుందని తెలిపారు. రెండు విడతలుగా మొత్తం రూ.



3 లక్షల బ్యాంక్ రుణం అందిం చనున్నట్లు తెలిపారు. మొదటి విడతలో ఒక లక్ష, రెండో విడతలో రూ.2 లక్షలు అందించడం జరుగుతుందన్నారు. అర్హులైన వారికి రుణాలు మంజూరు చేయడంలో బ్యాంకర్లు సహకరించాలని అన్నారు. ఈ రుణానికి సంబంధించిన ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని అ న్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి రామలింగేశ్వర్ గౌడ్, మైక్రో, స్మాల్, మీడియం ఎంటర్ప్రైజెస్ ఏడి శివ రామ్ ప్రసాద్, ఢిల్లీ ప్రతినిధి సంజీవ్ కుమార్ సైని, ఇన్చార్జీ డీ.పీ.ఓ నాగేంద్రం, ఎల్డియం అయ్యప్ప రెడ్డి , ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రమేష్ బాబు,చేనేత జౌళి శాఖ ఎ.డీ గోవిందయ్య తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలి : సీఐటీయూ

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల



కార్మికులందరికీ కనీస వేతనం రూ.26,000గా నిర్ణయించి అమలు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి వీ.వీ నరసింహా డిమాండ్ చేశారు. గురువారం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు.. జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీనారాయణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి సవరించాల్సిన జీవోలు 18 సంవత్సరాల కాలం గడిచిన సవరించడం లేదని, దీంతో కార్మిక వర్గం తీవ్ర శ్రమ దోపిడీ కి గురవుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. 1957 సంవత్సరంలో 15వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ డాక్టర్ అక్రాయిడ్ ఫార్ములా ప్రకారం కనీస వేతనాల నిర్ణయానికి ప్రాతిపదికగా ఉండాలని, ప్రభుత్వం ,యాజమాన్యాలు కార్మిక సంఘాలు ఆమోదిం చాయని తెలిపారు. రోజుకు కనీసం రూ.2700 క్యాలరీల శక్తినిచ్చే ఆహారం కార్మికులు తీసుకోవాలని , కనీస వేతనంలో కుటుంబం మూడు వినియోగ యూనిట్లకు అయ్యే ఆహారం ప్రతి యూనిట్ కు 18 గజల చొప్పున 72 గజాల దుస్తులు 10 శాతం ఇంటి అద్దె కనీస వేతనాలపై 20శాతం ఇంధన విద్యుత్ ఖర్చులు కలిసి ఉండాలని, వాటితో పాటు 1992 సుప్రీంకోర్టు తీర్పు రాప్త కోస్ బ్రెట్ కేసులోని తీర్పు ప్రకారం పై ఖర్చులతో పాటు కరువు భత్యం కూడా ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వాలు ఏమి పట్టించు కోకుండా పారిశ్రామికవేత్తల ప్రయోజనాల కోసం కార్మికుల పని గంటలు పెంచి రోజురోజుకు దోచుకు తింటున్నారని విమర్శించారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం కనీస వేతనాలు పెంచా ల్సిన తరుణంలో జీవోల సవరణ పేరుతో వేతనాలు తగ్గించి మరింత మోసం చేస్తున్నారని విమర్శించారు. సీఐటీయూ నాయకత్వం కార్మిక వర్గ సమస్యలపై ప్రశ్నిస్తుందనే నెపంతో కనీస వేతనాల సలహా మండలిలో సీఐటీయూకు ప్రాతినిథ్యం కల్పించకుండా విభజించు పాలించు అనే పక్షపాత ధోరణి ప్రదర్శించిందని విమర్శించారు. కార్మిక వర్గం ఐక్యంగా ఉండి సంఘటిత పోరాటాల ద్వారా కనీస వేతనం రూ.26 వేలు సాధించుకునే వరకు పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ, శారద, శివమ్మ పుష్ప, కురుమన్న, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

పరీక్షా కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

- కలెక్టర్ బీ. ఎం సంతోష్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల



నీట్ యూజీ - 2025 పరీక్షను అత్యున్నత ప్రమాణాలతో నిర్వహించేందుకు, పరీక్షా కేంద్రాల్లో అన్ని మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండే లా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ బీ.ఎం.సంతోష్ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల, ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల, పాలిటెక్నిక్ కళాశాలను నీట్ పరీక్షా కేంద్రాలుగా ఎంపిక చేయడానికి ఎస్పీ శ్రీనివాసరావుతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా గదుల వసతులు, సీటింగ్ ఏర్పాట్లు, సీసీటీవీ నిఘా, టాయిలెట్ల, వెంటిలేషన్,తదితర అంశాలను పరిశీలించి, పాఠశాల యాజ మాన్యానికి అవసరమైన సూచనలు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నీట్ యూజీ - 2025 (మే 4, 2025) పరీక్ష నిర్వహణలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ మార్గదర్శకాలను అనుసరించాలని పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలను అందుబాటులో ఉంచేలా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థులకు తగిన సీటింగ్ వ్యవస్థ కల్పించి, సీసీ టీవీ పర్యవేక్షణను తప్పనిసరిగా అమలు చేయాలని సూచించారు. అవసరమైన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రశ్నపత్రాల భద్రతతో పాటు, విద్యుత్, తాగునీరు,పరిశుభ్రత,టాయిలెట్ వసతులు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దివ్యాంగ విద్యార్థులకు ప్రత్యేక సదుపాయాలు అందించడంతో పాటు, పరీక్షా కేంద్రాల్లో శుభ్రత, ప్రశాంతత నెలకొనేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులు ఎలాంటి అసౌకర్యం ఎదుర్కొనకుండా ఏర్పాట్లు పూర్తిస్థాయిలో ఉండాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గద్వాల్ మండల విద్యాధికారి శ్రీనివాసులు, ప్రిన్సిపాల్స్ ఇమానుయేల్, జహీరుద్దీన్, కోఆర్డినేటర్ వెంకట్, గద్వాల్ టౌన్ ఎస్ఐ కళ్యాణ్, గద్వాల్ రూరల్ ఎస్ఐ శ్రీకాంత్ సంబంధిత అధికారులు, పాఠశాల సిబ్బంది తదితరులు, పాల్గొన్నారు.

ఆక్రమణకు గురైన కొత్త బావిని పునరుద్ధరించండి

- ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కో కన్వీనర్ శంకర ప్రభాకర్

నవతెలంగాణ - జోగులంబ గద్వాల



సంస్థానాదీసుల కాలంనాటి కొత్త బావిపై అక్రమ కట్టడాలను ఆపి వారిపై తగు చర్యలు తీసుకోని ఆ బావిని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని పురావస్తు శాఖకు కు అప్పగించి పురాతన నీటి నిల్వ వ్యవస్థ రక్షించాలని తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కో కన్వీనర్ శంకర ప్రభాకర్ డిమాండ్ చేశారు. గత జనవరి నెలలో మున్సిపల్ కమిషనర్, జిల్లా కలెక్టర్, జిల్లా అదనపు కలెక్టర్, గద్వాల ఎమ్మెల్యే లకు క్రీడా, ప్రజాసంఘాల, సీనియర్ సిటిజన్ ఫోరం, రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు వినతి పత్రం అందజేశామని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల పట్టణంలో బాలుర ఉన్నత పాఠశాల ముందర ఉన్న కొత్త బావి నీ కూల్చి అక్రమంగా షాపులను నిర్మిస్తున్నారని, అది రాజుల కాలం నాటి బావి అని దానిని కాపాడవలసిన బాధ్యత మనపై ఎంతైనా ఉందని, కానీ భావి ప్రాంగణంలో కమర్షియల్ కాంప్లెక్స్ కట్టి షెటర్స్ ను రోడ్డుకు పెట్టారని, పక్కన నే అనంత కన్వెన్షన్ హాల్ యొక్క ఎక్సేస్ట్ ఫ్యాన్లను క్రీడా మైదానం వైపు పెట్టారని దానివలన వాకర్స్, క్రీడాకారులు అనారోగ్యానికి గురి కావడం జరుగుతుందనీ, క్రీడా ప్రాంగణం ను కూడా ఆక్రమించుకున్నట్లు తెలుస్తుందని ఆక్రమణకు గురి అయిన ప్రాంగణమును పరిశీలించి వారిపై తగు చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో కరపత్రంలను ముద్రించి, ప్రజలకు అవగాహన కల్పించి తమ కార్యాచరణను మొదలు పెడతామని, గతంలో ఎన్నోసార్లు అధికారులను, ప్రజా ప్రతినిధులను కూడా కలిసామని నేటి వరకు దానిపై ఎలాంటి చర్య తీసుకోకుండా అధికారులు, ప్రజా ప్రతినిధులు మౌనం పాటిస్తున్నారని, ఆ మౌనం అంతర్యం ఏమిటో అర్థం కావడంలేదని, అక్రమణకు గురి అయిన కొత్త బావి, గద్వాల కోట కూడా అక్రమాలకు గురైందని వెంటనే ప్రభుత్వం స్వాధీనం చేసుకొని చారిత్రక కట్టడాలను పునరుద్ధరించాలని ఆయన ఈ సందర్భంగా అన్నారు. లేకపోతే ప్రజా ఉద్యమాలు ఉద్రిక్తం చేస్తామని అన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన..

నందిన్నె గ్రామస్తులు



నవతెలంగాణ - ధరూర్

జోగులాంబ గద్వాల జిల్లాలోని నందిన్నె గ్రామంలో కుర్వ సవారప్ప కూమారుడి వివాహ వేడుకల్లో గ్రామస్తులు హాజరై నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆయురారోగ్యాలతోను,అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో నిం డు నూరేళ్ల చల్లగా ఉండాలని ఆశీర్వదించి నూతన జంటకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఆంజనేయులు, నందిన్నె మహదేవ్, బేల్లం వీరన్న గౌడ్, గిడ్డప్ప గోకారప్ప పెద్దంటి వీరన్న, వలీ, కర్రెప్పతాతలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో.. బండ్ల సాయి సాకేత్ రెడ్డి





నవతెలంగాణ - ధరూర్

కేటీదొడ్డి మండలంలోని గంగన్ పల్లి, పాతపాలెం, ఇర్కిచెడు తండా, సోంపురం గ్రామాలలో గురువారం జరిగిన వివాహ వేడుకల్లో గద్వాల శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి హాజరై నూతన వధూవరులకు అక్షంతలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట మన్నాపురం మాజీ సర్పంచ్ మహబూబ్, పాగుంట నవీన్ కుమార్ రెడ్డి,వెంకటేష్,నాయకులు,కార్యకర్తలు,యూత్సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వివాహ, శుభకార్యాల్లో..

నియోజకవర్గంలోని మన్నాపురం, గుడ్డెందొడ్డి, పాతపాలెం, గ్రామాల్లో వివాహ, శుభకార్యాల్లో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలి పారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చి బాబు, శ్రీనివాస్ యాదవ్, విష్ణు, బలరాం నాయుడు, ప్రేమ్ రాజ్, గోపాల్, మీ సాల కిష్టన్న,భూపతినాయుడు, గొర్ల తిమ్మప్ప, నాగేష్ నాయకులు పాల్గొన్నారు.

మృతదేహానికి నివాళులర్పించిన నాయకులు

నవతెలంగాణ - ధరూర్

గద్వాల నియోజకవర్గంలోని కే.టీదొడ్డి మండలంలోని నందిన్నె గ్రామానికి చెందిన బోయ తిమ్మయ్య బార్య అనారోగ్యం తోమృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న నందిన్నె కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆమె స్వగృహం చేరుకుని పార్థీవ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఆంజనేయులు, నందిన్నె మహదేవ్ గిడ్డప్ప తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

